ANDHRA JYOTI, VIJAYAWADA, Regd. No. HVJ 37

ఉదయం

ఆంధ్రజ్యోతి

**** Telephones: 74212- 74343

సంపుటి 18 సంచిక 113 | విజయవాడ, అక్టోబర్ 24 1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక	ఏజెంటుద్వారా రు. పై.	హాస్టుద్వారా రు. పై.
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28-20	30-00
6 నెలలకు	56-80	60-00
12 నెలలకు	112-80	120-00

సచిత్ర వార పత్రిక	ఏజెంటుద్వారా రు. పైసలు	హాస్టుద్వారా పై
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

మంట చుట్టలు
శ్రేష్ఠమైనవి
ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం లనే డమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ జిహ్వకు క్షేమకరం కొన్నారు.
రేవతి టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
ఉస్మాన్‌షాహీ, హైదరాబాద్ -500 012.

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రానికి రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 23—హైదరాబాద్‌లో దూరదర్శన్ కేంద్రానికి నేటి సాయంత్రం రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన అభ్యుదయ సదస్సులో మాట్లాడుతూ శక్తివంతమైన దూరదర్శన్ ప్రజల శ్రేయస్సుకు ప్రయత్నించాలన్నారు.

ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు దూరదర్శన్ చూచే భాగ్యం ప్రజలకు ఎప్పుడు కలుగుతుందోనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి శ్రీ అద్వానీ తమ శాఖనుచక్కగా ప్రజోపయోగకరంగా చక్కదిద్దుతున్నందుకు రాష్ట్రపతి ఆయనను అభినందించారు.

శ్రీ వెంగళరావు బాగా పనిచేస్తున్నారంటే మిగిలినవారు దుఃఖపడితే ఏమి లాభమని రాష్ట్రపతి అన్నారు.

దేశ ప్రజలంతా తాను ప్రతికి బయట పడ్డందుకు సంతోషించారని. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రాజేంద్రప్రసాద్‌వంటి వారికి లభ్యం కాని ఏకగ్రీవ ఎన్నిక ఒక సామాన్య రైతుకు లభించిందంటూ పార్టీకి, వ్యక్తికి సంబంధం లేని విశ్వార్హ సేవ చేయగలిగితే చాలు సన్నారు.

దేశమంతటా అన్ని గ్రామాలలో దూరదర్శన్ రావాలంటే రెండు ప్రణాళికల కాలం పడుతుందన్నారు.

తొలుత కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి శ్రీ అద్వానీ స్వాగతం పలుకుతూ, దూరదర్శన్ కేవలం మనోరంజకంగానేకాక గ్రామాభ్యుదయాన్ని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు నడుపుతున్నామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ హైదరాబాద్ రాజధానికి ఉపయోగపడే విధంగా ఒక కిలోవాట్ ట్రాన్సమిటర్‌తో ఒక కేంద్రాన్ని నెలకొల్పమని శ్రీ అద్వానీని కోరారు. సొంత లేని పంచాయతీలు దూరదర్శన్ కొనడానికి వీలుగా ప్రభుత్వం కొంత సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు.

రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ ధన్యవాదాలు సమర్పిస్తూ, దూరదర్శన్ ద్వారా తెలుగు వెలుతుంటావని

(మిగతా 3 వ పేజీలో)

హైదరాబాద్ టెలివిజన్ కేంద్రం వివరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 23 — నేటినుంచి ప్రతిరోజు రాత్రి ఎడు గంటలనుంచి ఎనిమిది గంటలవరకు హైదరాబాద్ టెలివిజన్ కేంద్రం నుంచి ఒకటవ బ్యాండ్‌పై వార్తల ఛానెల్ నుంచి కార్యక్రమాలను ప్రసారం చేస్తారు. స్కూలు విద్యార్థులకు అరగంట కార్యక్రమాలను తర్వాత ప్రసారం చేస్తారు.

హైదరాబాద్‌లోని టెలివిజన్ టవర్ ఎత్తు 150 మీటర్లు. 17 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నది కిలోవాట్ల శక్తిగలిగిన ట్రాన్స్‌మీటర్ ద్వారా 38 లక్షల జనాభా టెలివిజన్ కార్యక్రమాలను తిలకిస్తారు. వీరిలో 19 లక్షల మంది గ్రామీణ ప్రాంతాలలో వుండగా, 19 లక్షల మంది పట్టణ ప్రాంతాలలో వున్నారు. ఉపగ్రహం కింద 249 గ్రామాలతో పాటు 1600 గ్రామాలకు ఈ ట్రాన్స్‌మీటరు ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో మొదటిదశలో 249 రెండవ దశలో 181 పాఠశాల టెలివిజన్ సెట్లను ఏర్పాటు చేస్తారు.

హైదరాబాద్ ట్రాన్స్‌మిటర్‌ను భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ సరఫరా చేసింది.

వాఘేలా గ్రామం ఆదర్శం

సురేంద్రనగర్, (గుజరాత్) అక్టోబరు 23—సురేంద్రనగర్ జిల్లా వాఘాన్ తాలూకా వాఘేలా గ్రామ పంచాయతీలోని మొత్తం 11 సీట్లను హరిజనులు గెల్చుకున్నారు ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయంపొందిన అభ్యర్థులలో కొందరు మహిళలుకూడా వున్నారు.

2,200 మంది జనాభావున్న ఈ గ్రామ పంచాయతీని పూర్తిగా హరిజనులు నిర్వహించాలని గ్రామ పెద్దలు నిశ్చయించారు.

సమాచార భవిష్యత్తుపై వచ్చే ఏడాది ప్రారంభంలో ప్రభుత్వం నిర్ణయం

—కేంద్ర మంత్రి శ్రీ అద్వానీ వకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 23—వచ్చే సంవత్సరం ఆరంభంలో సమాచార్ వార్తా సంస్థ విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించగలదని కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రి శ్రీ ఎల్. కె అద్వానీ నేడు వార్తానం చేశారు. పార్లమెంటుచట్టం అవసరమైతే, వచ్చే సమావేశాలలో నే చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

ఆకాశవాణి పని తీరుతెన్నులపై వ్యాఖ్యానిస్తూ, పబ్లిక్ కమిటీ శీఘ్రగతిన నివేదిక రూపొందిస్తున్నదని. ఆ కమిటీ అభ్యర్థనపై కాలాన్ని మరి మూడు నెలలు పొడిగించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ టెలివిజన్ కేంద్రం ప్రసారాలు ప్రారంభించడంతో ఉపగ్రహం ద్వారా ప్రసారం చేసే పథకం మూడింట రెండు వంతులు పూర్తయిందని పేర్కొంటూ. బీహార్‌లోని ముజఫర్‌పూర్, పంబల్‌పూర్. లలో మరిరెండు కేంద్రాలు వచ్చే సంవత్సరం ఆరంభంలో పూర్తి కాగలవని భావిస్తున్నట్టు శ్రీ అద్వానీ తెలియజేశారు. ప్రతి సంవత్సరం 105 లక్షల రూపాయలు ఖర్చయ్యే టెలివిజన్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పడం జరిగిందని ఆయన అన్నారు.



ఫిలిం సెన్సార్ బోర్డు

ఫిలిం సెన్సార్‌బోర్డును హైదరాబాద్‌లో కాని, బెంగుళూరులో కాని ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో వుందని ఆయన చెప్పారు. మద్రాసు లోని తెలుగు చిత్ర నిర్మాతలు ఫిలిం సెన్సార్ బోర్డు మార్చిదిని వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలిపారు. కన్నడ చిత్రాలవలె కాక తెలుగు చిత్రాలు ప్రాసెసింగ్‌కోసం మద్రాసు వెడుతున్నాయని చెబుతూ ఈ విషయంలో అవసరమైన చర్యలు గైకొనగలనని ఆయన వాగ్దానం చేశారు.

ఆకాశవాణి సంగీత, నాటక విభాగం పని గురించి వ్యాఖ్యానిస్తూ, పాక్షికదృష్టితో వ్యవహరించారని, ప్రస్తుతం ఆ దోరణిని పూర్తిగా మార్చివేయడం శ్రీ అద్వానీ తెలిపారు.

వచ్చేనెల నాగ్పుర శేడీన రాష్ట్రాల సమాచార మంత్రులు న్యూఢిల్లీలో సమావేశమైనప్పుడు ఈ విషయాలపై తాను చర్చలు జరపాలని కోరుతున్నానని ఆయన వెల్లడించారు.

వచ్చే మార్చి నెల లోపల రాష్ట్ర శాసనసభ ఎన్నికలు

—శ్రీ సురేంద్ర మోహన్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 23 — ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి లేదా మార్చిలో జరుగుతాయని దక్షిణాది రాష్ట్రాలలో జనతాపార్టీ ఎన్నికల ప్రచార సంఘం కన్వీనర్ శ్రీ సురేంద్రమోహన్ నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో అన్నారు.

వచ్చే ఎన్నికలలో జనతా పార్టీ విజయం సాధించగలదని తాను ఆశిస్తున్నానని పేర్కొంటూ అందుకు ఆయన ఈ క్రింది మూడు కారణాలు చెప్పారు: 1. ఆత్యయిక స్థితి అమలులో వున్న కాలంలోజరిగినఅత్యాచారాలగురించిఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇప్పుడు వివరించడం జరిగింది. 2. కడచిన లోకసభ ఎన్నికలలో జనతాపార్టి "కిడిడీ" పార్టీ అన్నప్రదాతాన్ని ప్రజలు నమ్మారు. కాని ఈసారి అట్టి ప్రదానికి విలువలేదు; 3. జనతా పార్టి ఒక సంస్థగా రాష్ట్రంలో బలపడి ప్రజలమద్దతును సంపాదించింది.

భార్గవ కమిషన్ విచారణలో వెంగళరావు మంత్రివర్గం చేసిన అత్యాచారాలు బయల్పడుతున్నాయని శ్రీ సురేంద్ర మోహన్ పేర్కొంటూ, ఎట్టి పరిస్థితులలోను శ్రీ వెంగళరావును జనతా పార్టిలో చేర్చుకొనబోమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు మార్చి 15వ తేదీలోగా జరుగుతాయని, ఈ లోపుగా రాజ్యాంగం 42వ సవరణను తొలగించిన. అవసర్మ ప్రభుత్వం కొనసాగుతుందని ఆయన అన్నారు

డాక్టర్ చెన్నారెడ్డి జనతాపార్టీలో చేరే విషయమై తనకేమీ తెలియదని ఆయన అన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు జనతాపార్టీ తన అభ్యర్థుల జాబితాను ఏదంచేయడానికి ముందు సూక్ష్మస్థాయి పార్టీతోను, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీతోను చర్చలు జరపగలదని శ్రీ సురేంద్రమోహన్ చెప్పారు.

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి, విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయ్ సోవియట్ యూనియన్ పర్యటనకు మాస్కో వెడుతున్న సందర్భంలో ఢిల్లీ విమానాశ్రయంలో ప్రసానిరో కిరిచాంకం చేస్తున్న దృశ్యం రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి, ఈ ఫొటోలో రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ బహుగుణ, హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌లు కూడా చూడవచ్చు

ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసుపై తిరిగి నిషేధం ప్రసక్తిలేదు: ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 23—రాష్ట్రంలోని ప్రభుత్వ డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు పెట్టడంపై నిషేధాన్ని పునః ప్రవేశపెట్టే ప్రసక్తిలేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు స్పష్టం చేశారు.

నేటి ఉదయం స్థానిక గాంధి ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వెంట్స్ అసోసియేషన్ మూడవ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఎదురవుతున్న సమస్యను పరిష్కరించడానికి వైద్య వ్రతి ఒక్కరు వాస్తవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేయడంపై నిషేధం సంబంధ ఆచరణ సాధ్యంకాదని, రాష్ట్రంలో ఇది తొలుత వివాదమయిందని ముఖ్యమంత్రి చెప్పారు

మద్యపాన నిషేధం కూడా ఆచరణ సాధ్యం కాదు కనుక క్రమక్రమంగా దానికి తాను వ్యతిరేకినని ముఖ్యమంత్రి తెలిపారు. అమలు విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది కనుక మద్యపాన నిషేధం ప్రవేశపెట్టడం చేలిక కాదని ఆయన తెలియజేశారు.

తొలుత మద్యపాన నిషేధం అమలు పరిచే యంత్రాంగం పని, విధానాలు పెంచాలని, విజయవంతంగా అమలుపరచడం కోసం వారు ఈ విధానానికి కట్టుబడి వుండాలని ఆయన సలహా ఇచ్చారు. సమీప భవిష్యత్తులో రాష్ట్రంలో మద్యపాన నిషేధం ప్రవేశపెట్టాలని తమ ప్రభుత్వం యోచించడం లేదని వెంగళరావు వెల్లడించారు.

సివిల్ సర్వెంట్ల కొన్ని కోర్కెల గురించి ప్రస్తావిస్తూ: సివిల్ ప్రభుత్వాలకు పేతనాల వ్యవస్థలోని అసమానతలను తగ్గించాలన్న దృష్టితో పేతనాల సవరణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

వైద్య, ఆరోగ్య సర్వీసులను పెంచుగు పరచడం ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు తీర్చడంకోసం ఈ సమావేశం నిర్మాణాత్మకమైన, నిర్దిష్టమైన సూచనలు చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు

సమావేశానికి ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ గంగోపాధ్యాయ అధ్యక్షతవహించారు.

వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ శాంతారావుయాదవ్‌మాథురే కూడా సభలో ప్రసంగించారు

సివిల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి నరసింగరావు సభలో మాట్లాడారు డాక్టర్ కె రాజ్యలక్ష్మి కార్యదర్శి నివేదిక చదివారు.

గాంధి ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ పి. అనంత [illegible] స్వాగతం పలికారు. అసోసియేషన్ కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ రామయ్య వందన సమర్పణ చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వైదొలగాలని 60 మంది బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్ల విజ్ఞప్తి

పాట్నా, అక్టోబరు 23 — శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతర ఎ. ఐ. సి. సి. కార్యవర్గం సభ్యులు క్రమశిక్షణా రాహిత్యం బెదిరింపు వాతావరణాన్ని సృష్టిస్తున్నారని బీహార్‌కు చెందిన 60 మంది కాంగ్రెస్‌లెజిస్లేటర్లునేడు ఆరోపించారు శ్రీ రెడ్డి నాయకత్వం మార్పు సాధిగా జరగడానికి వీలుగా వదవి నుంచి వైదొలగాలని వారు కోరారు.

వారొక సంయుక్త ప్రకటన చేస్తూ. ఎ ఐ సి సి రిక్విజిషన్ సమావేశం కోసం జరుగుతున్న ప్రయత్నాలను పార్టీ విధి మావకి విరుద్ధమైనవిగా గాని, పార్టి ప్రయోజనాలకు చెల్లుబాటేనివిగా గాని పరిగణించరాదని పేర్కొన్నారు. శ్రీమతి గాంధికి ఇటీవల ప్రజలు ఇచ్చిన ప్రోత్సాహం బలహీన వర్గాలకు, అట్టడుగు వర్గాలకు ఆమె మార్గమే ఆశాజ్యోతి అని ఋజువు చేస్తున్నదని వారు అన్నారు.

గత ఆరు నెలలుగా కాంగ్రెస్ కార్యకర్తలకు సరైన మార్గాన్ని చూపించడంలో నాయకత్వం విఫలమైందని, జనతాపార్టీ వైఫల్యాలను అదుపుగా తీసుకొనలేక పోయిందని ప్రకటనలోనారులు విమర్శించారు.

జాతీయ ఆర్థిక విధానం ప్రాథమిక సూత్రాల నుంచి దేశం ప్రక్కకు మళ్ళుతున్నదని, దీనిని కాంగ్రెసు వాదులు ప్రతిఘటించాలని వారు కోరారు.

శ్రీమతి గాంధికి కాంగ్రెసు యూత్ ఫోరం మద్దతు

చండీఘర్, అక్టోబరు 23—కాంగ్రెసు పార్టికి, దేశానికి ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో నాయకత్వాన్ని సమకూర్చుగల్గింది శ్రీమతి ఇందిరా గాంధి ఒక్కరేనని కొత్తగా ఏర్పాటైన కాంగ్రెసు యూత్ ఫోరం అధ్యక్షులు ప్రాణ్ మెంటు సభ్యుడు శ్రీ రాంచంద్ర రథ్ అన్నారు.

మెజారిటి ఎ ఐ సి. సి ప్రతినిధులు ఏ వ్యక్తి అభ్యర్థిత్వానైనా సమర్థిస్తే అది పార్టి క్రమ శిక్షణను ఉల్లంఘించినట్టు కాదని ఆయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ కె.డి. మాలవీయ హెచ్చరిక

నాగపూర్ అక్టోబరు 23—ఇప్పుడు కాంగ్రెసు పార్టిలో నిలిక "ప్రమాదకరమని". దానిని ఎట్టి పరిస్థితులలో సు వివారించాలని ప్రెధానియం. రసాయనాల శాఖ మాజీ మంత్రి శ్రీ కె.డి మాలవీయ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

నిలిక నివారణ కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు కాంగ్రెసును పటిష్టంచేసి, ప్రజల సమస్యలను గుర్తించడం పోషలిజం వైపు ప్రజలను నడిపించడమే కాంగ్రెసు లక్ష్యమని ఆయన అన్నారు.

పార్టిలో నిలికను నివారించి, సమైక్యతను సాధించే ప్రయత్నంలో భాగంగా బొంబాయి నుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ మాలవీయ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్‌తో చర్చలు జరిపారు

భారత్ యువక్ సమాజ్ నిరసన

న్యూఢిల్లీ, అక్టోబరు 23 — భారత్ యువక్ సమాజ్ ఆధ్వర్యంలో నిన్నఇక్కడి పెక్కు సంస్థలు సమావేశమై ఎ ఐ సి.సి రిక్విజిషన్ కోసం పంతకాలు సేకరిస్తున్న వారి సంఖ్యను సంబంధించి ఇందిరా గాంధి పరం తప్పు అంకెలు ఇస్తున్నట్టు ఆరోపించారు. ఈ విషయాన్ని ఎ. ఐ సి సి సభ్యుడు కేంద్ర భారత్ యువక్ సమాజ్ అధ్యక్షుడు శ్రీ హరి అమర్ అజిత్ సింగ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు

ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యులతో భారత వ్యాయామాదుల సమాఖ్య అఖిల భారత వంజారీ అసోసియేషన్ తదితర సంఘాలున్నాయి.

శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ వై. బి. చవాన్ నాయకత్వంలోని సమావేశం పూర్తి విశ్వాసం ప్రకటించింది

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఇరాక్ రాక

బాగ్దాద్, అక్టోబరు 23 — కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నాయకత్వాన భారతీయ ప్రతినిధివర్గం అధికార పర్యటనలో రెండు రోజులు పర్యటించడానికి గురువారం ఇరాక్ వచ్చింది. తమకు శేషాల మధ్య సంబంధాల అభివృద్ధికి ఈ పర్యటన దోహదపడుతుందని జరిగింది.

'ఇండియా, రష్యాల మధ్య శాశ్వత మైత్రి నెలకొనాలి'

—ప్రధాని శ్రీ మొరార్జీ ఆకాంక్ష

పోచి, అక్టోబర్ 23-సోచి సిటీకౌన్సిల్ తన గౌరవార్థం విప్పు రాత్రి ఏర్పాటుచేసిన విందులో భారత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఇండియా, సోవియట్ యూనియన్‌ల మధ్య "శాశ్వత మైత్రి"ని కోరుతూ బోస్టు ప్రతిపాదించారు.

రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత సన్నిహితం చేయడమే తన పర్యటన లక్ష్యమని ఆయన స్పష్టంచేశారు.

రెండు దేశాల మధ్య సంబంధాలు తగినంత సన్నిహితంగా వున్నాయని, అయితే వ్యక్తిగత సంబంధాలద్వారా ఆ సంబంధాలను మరింత సన్నిహితం చేయాలన్నదే తన ఉద్దేశమని శ్రీదేశాయ్ పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్ పర్యటనకు తనను ఆహ్వానించినందుకు, తన పర్యటనకు తగు ఏర్పాట్లు చేసినందుకు సోవియట్ కమ్యూనిస్టు పార్టి నాయకులకు, ప్రెసిడెంట్ బ్రెజ్నెవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సోచినగర్ మేయర్ అనటోలి ఉడాలోవ్ టాస్టు ప్రతిపాదిస్తూ బ్రెజ్నెవ్‌తో శ్రీ మొరార్జి జరుపుతున్న చర్చలు రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత అభివృద్ధి చేసుకొనడానికి అని పటిష్ఠం కావడానికి తోడ్పడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రపంచ వ్యాప్తంగా సుస్థిర శాంతి నెలకొనాలనే ఎల్లప్పుడూ సోవియట్ యూనియన్ వాంఛిస్తున్నదని ఆయన చెప్పారు.

ప్రప్రథమంగా సోచి పందర్శించిన భారత ప్రధాని శ్రీ మొరార్జీకి, విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయికి నగర మేయర్ పతకాలను బహూకరించారు.

విప్పు మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన శ్రీ మొరార్జీ దేశాయ్ విప్పు పాయంత్రం శానిటోరియమ్ పందర్శించారు. అక్కడ విశ్రాంతికి, రిక్రియేషన్‌కు చేసిన ఏర్పాట్లకు ప్రధాని ప్రశంసించారు.

ఆ శానిటోరియమ్‌లో వారం రోజులపాటు విశ్రాంతి గైకొనవలసిందిగా శానిటోరియమ్ డైరెక్టర్ కోరగా "నేను ఎప్పుడూ విశ్రాంతి తీసుకొనలేదు" నేను డైలులో వున్నప్పుడు మాత్రమే విశ్రాంతి" అని శ్రీ మొరార్జీ అన్నారు.

లోకంతీరు

"కాస్త దూరం పెట్టికాల్చుకోరా, హైజాకింగ్ విమానంలా అది ఎటుపోతుందో తెలియదు!"

కేరళ ముఖ్యమంత్రి విజయం

తిరువేంద్రం, అక్టోబరు 23 — కజక్కుట్టం నియోజకవర్గంలో విప్పు పోలైన మొత్తం ఓట్లలో 60 వేల ఓట్లు లెక్కించినప్పుడు కాంగ్రెసు ముఖ్యమంత్రి శ్రీ ఎం కె ఆంటోనీ ప్రతిపక్షాల సంయుక్తంగా బలపడుతున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పిరప్పన్‌కోడ్ శ్రీధరన్ నాయర్ ఏ ఎనిమిదివేల ఓట్లకు పైగా అధిక్యతలో వున్నారు.

శ్రీ ఆంటోనికి 33,474 ఓట్లు రాగా, శ్రీ శ్రీధరన్‌నాయర్‌కు 25,416 ఓట్లు వచ్చాయి.

ఇంకా పదివేల ఓట్లు లెక్కించవలసి వుంది

మాస్కో, అక్టోబరు 23 — మరొక ప్రపంచ యుద్ధం జరగాలని చైనా కోరుతున్నదని, అందుకోసం కవ్వింపు ప్రకటనలు చేస్తున్నదని సోవియట్ వారావంత్ట టాస్ ఆరోపించింది.

అయిదు కోట్ల ఖర్చుతో తిరుమలకొండపై పూలతోటలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, అక్టోబరు 23 — పూలతోటలు, చెట్లు పెంచడం ద్వారా తిరుమల తిరుపతి కొండలను మరింత అందంగా, శోభాయమానంగా తీర్చిదిద్దడానికి దేవస్థానం బోర్డు అయిదు కోట్ల రూపాయలను మంజూరు చేసిందని తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ రాజగోపాలరాజు నేడిక్కడ ప్రకటించారు.

కొత్త రకం పుష్పాన్ని పరిచయం చేయడానికి ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ఆయన ఈ విషయం చెప్పారు. తిరుమలలో పూలతోటల అభివృద్ధికి తమన్నా గార్డెన్ సూపర్ వైజర్ ఎంతో ఉత్సాహాన్ని చూపుతున్నారని ఆయన ప్రశంసించారు.

ఇక్కడ చాలా అరుదుగా లభించే పూల మొక్కలను కొనుగోలు చేయడానికి వలుపురు అభిలాష చూపుతున్నారని ఆయన అన్నారు.

దేవస్థానంపాలన విధానాన్ని అభివృద్ధి చేయడానికి, యాత్రికులకు సౌకర్యాలను కల్పించడానికి అధికారులు మరింత శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

పూలమొక్కలను అమ్మడానికి దేవస్థానం ఒక సర్వీసు ఏర్పాటుచేస్తే బాగుంటుందని శ్రీ రాజు అన్నారు. కర్తవ్య పాలనలో మంచిపనులను చూసిన అధికారులకు బహుమతులనిచ్చే పథకాన్ని ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

రాయలసీమ కొండప్రాంతంలో బృందావన్ గార్డెన్ పద్ధతిలో పూలతోటలను పెంచడానికి దేవస్థానం తీసుకొన్న నిర్ణయానికి ఎండోమెంట్ కమిషనర్ శ్రీ పురుషోత్తంనాయుడు ప్రశంసించారు.

తమన్నా గార్డెన్ సూపర్ వైజర్ వందన సమర్పణ కావిస్తూ ఒకటిన్నర సంవత్సరాల క్రమపద్ధతిలో ఈ కొత్త రకం పుష్పాన్ని కనిపెట్టినట్టు దానికి "రాజగోపాలరాజు" అని పేరు పెట్టినట్టు చెప్పారు.

కరీంనగర్ జిల్లాలో మెట్టపైర్లకు విశేష నష్టం

కరీంనగర్ జిల్లాలో ఈ సంవత్సరం అనావృష్టి కారణంగా కనివిని ఎరుగని దుర్భిక్షస్థితి ఏర్పడిందనిచెప్పవచ్చు. పోలంపాడు ప్రాజెక్టు కమాండు ఏరియా క్రింద వున్న జగిత్యాల మెట్పల్లి పెద్దపల్లి మంథని తాలూకా ఆయకట్టు పోలాలు తప్ప జిల్లాలో మిగతా వ్యవసాయం పూర్తిగా బావుల చెర్వుల, కుంటల మీదనే ఆధారపడివుంది. ఇవన్నీ వర్షాధారంగా వున్నవే.

మొత్తం పాలకమాండు ఏరియా అనగా చెర్వుల, కుంటల, బావుల క్రింద ఆయకట్టు 1.11 లక్షల హెక్టారులవుండగా వర్షాభావంచే కేవలం 78 200 హెక్టారులలో వరినాట్లు పూర్తయాయి.

జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టులైన (నర్మాల్ ప్రాజెక్టు) ఎగువ మానేరు ప్రాజెక్టు. కనిగిరం చెర్వులో సరుసగా 14 వేలు, 9 వేల ఎకరాల ఆయకట్టు వుండగా కేవలం నర్మాల్ ప్రాజెక్టు క్రింద 10 వేల ఎకరాలకు పైచిలుకు వరినాట్లు వేశారు.

కనిగిరం చెర్వులో ఈ సంవత్సరం నీరు రానందున 6 వేల ఎకరాలు ఆయకట్టు వున్న చోట కేవలం 140 ఎకరాలలో నాటు వేశారు. చెర్వులో నీరు ఎండిపోయింది. పంటలు ధ్వంసమయ్యాయి. పోలంపాడు అచ్చంపేట పోలాలు జిల్లాలోని మధ్యతరహా నీటి ప్రాజెక్టులైన చెర్లాం జంగాల్ పాలకుర్తి దుర్గేడు వాగు మంథని ప్రాంతంలోని వరిపైర్లు అంతంతగానే వున్నాయి.

జిల్లాలో బోరు మెట్టపంటలు పాదారంగా 3,2 3,816 హెక్టారులలో వేయుచం జరుగుతుండగా ఈ సంవత్సరం 290891 హెక్టారులలో వేయడం జరిగింది. 16459 హెక్టారులలో మొక్కజొన్న 1 లక్ష 6వేల హెక్టారులలో జొన్న 77886 హెక్టారులలో పెసర్లు. 34460 హెక్టారులలో పేరుశెనగ 7800 హెక్టారులలో కందులు వేశారు.

రెండెకరాలలో పెసలు వేయగా కేవలం 50 శేరుల పెసలు మాత్రమే చేతికొచ్చాయని. కంట క్రింద భూమి 2 1/2 ఎకరాల్లో వరివేయగా బాట్లు తప్ప వరకే నీరు లభ్యమయిందని. నీరు లేక మడులు ఎండిపోయాయని. ఇతని పొలంలో బావి పగైరా లేవు అని. మొలంగూరు వాస్తవ్యుడైన జేనులాల్ రెడ్డి. ఎండలు బాగావుండుటచే రాగి గొట్ట వ్యాధి రోగం. దోమకాటు. వర్షం ఎక్కువరుతున్నాయని శ్రీరామయ్య సింగరెడ్డి పన్నాకాలు రైతు తెల్పారు.

మొక్కజొన్న పంట జిల్లాలో అంతంత మాత్రంగానే వుంది. ఇక జొన్నచేలు విత్తులు పాలుపట్టే సమయానికి వీటిపడిలేక. వర్షంలేక కంకికి విత్తులు నామమాత్రంగానే వున్నాయి. గాని అవి తాలు విత్తులు. పేడుకవగ పంటకు చీడ తగిలి పంట పరిగా లేకపోగా పేడుశెనగ పికే సమయానికి వాతావరణంలో తేమ లేకపోవుటచే పగం కాయ టూమిలికి పగం కాయ చేతికి వచ్చిందని హుజూరాబాద్ తాలూకా మెట్పల్లి గ్రామవాసులైన శ్రీ తుమ్మల శ్రీరాంరెడ్డి తెల్పారు మొత్తంమీద పంటలు సంతృప్తికరంగా లేవు 45 శాతం పంటలు చేతికి అందేలాగువున్నాయి ఆయకట్టు క్రిందమన్న జగిత్యాల మెట్పల్లి, పెద్దపల్లి, మంథని తాలూకాలోని వరిపైరు తృప్తికరంగానే వున్నాయని. మూడు నాలు రోజులలో వర్షాలు ఎడవి చోటపిపి వుత్పత్తిలో తగ్గుముఖం ఏర్పడుతుందని రాబోయే రబీ పంటలు కూడా దీని వల్ల దెబ్బ అని, వర్షకాలంలోనే బావులలో నీరు లేని పరిస్థితి ఏర్పడిందని వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టరు తెల్పారు.

మెట్ట ప్రాంతాలలో నీరు లభ్యంగాక పశువులు దాటుకున్న పరిచేలు, ఎండిపోతున్న తోటలు, కీటలు వాడిన చెర్వులు కనిపిస్తున్నాయి వున్న బురద నీరును రైతులు గూడువేసి పొలాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తూ వానమీద ఆశతో బతికి లేసుకున్నారు. ప్రభుత్వం వారు సర్వేజరిపి బుణాలు, శిస్తులు వసూళ్ళను వాయిదా చేస్తు రైతులు విలవిల్లాడకోవడానికి అదనంగా తగవు నివారణ చర్యలు చేపట్టాలని, మధ్యకాలిక, స్వల్పకాలిక బుణాల వసూళ్ళకూడా నిలిపివేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోనే అవసరం ఎంతైనా వుంది

"ఆంధ్రజ్యోతి" విలేకరి,
కరీంనగర్.

వర్షాభావంవల్ల దెబ్బతిన్న జొన్న చేను చూసి దిగులుపడుతున్న రైతు

అనంతపురం "ప్రగతి ఆర్ట్స్" నాటక బృందం

అనంతపురం "ప్రగతి ఆర్ట్స్" అనన్య కృషి

సమాజంలో తిరతరాలుగా జీర్ణించుకొని పోయిన మూఢనమ్మకాలను, భావదాసోలను తొలగించి, ప్రజలను చైతన్యవంతులను చేయడానికి తిరిగిలను ఉపయోగించాలనే ఉత్సాహవంతులైన యువకులు కొందరు నాలుగేళ్ళక్రితం స్థాపించిన సంస్థ "ప్రగతి ఆర్ట్స్".

ఈ కొద్ది కాలంలోనే ఈ సంస్థ అభ్యుదయ శీలమైన నాటక, నాటికలనేకం ప్రదర్శించి, అనేక బహుమతులను పొందింది. వీరు కేవలం పట్టణ ప్రాంతాలలోనే తమ ప్రదర్శనలు ఇవ్వకుండా గ్రామీణ ప్రాంతాలకు కూడా వెళ్ళి అక్కడ ప్రజల సహకారాలతో స్టేజి నిర్మాణం మొదలైన హంగులు ఏర్పరచుకొని నాటక ప్రదర్శన లిస్తున్నారు.

డాక్టరు కొర్రపాటి గంగాధరరావు రచించిన నాటకం "యథా ప్రజా – తథా రాజా" చాలా గ్రామాలలోను, నాటక పోటీలలోను ప్రదర్శించి ప్రశంసలు పొందుకొన్నారు ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన నాటక పోటీలలో ఈ నాటకం ప్రదర్శించి ఉత్తమ ప్రదర్శనబహుమతి రు.616లు పొందుటేకాక, ఉత్తమ నటుడు, ఉత్తమ హాస్యనటుడు, ఉత్తమ నటి మొదలైన వాటిని ఈ సంస్థ బహుమతులు పొందింది అనంతపురంలో ఇటీవల జరిగిన నాటక పోటీలలో వీరి ప్రదర్శనకు ఉత్తమమైనదిగా ఎరిగిజనపొంది, బహుమతి గెలుచుకున్నది మిగిలిన ఎనిమిది బహుమతులను కూడా ఈ సంస్థ ఆ ప్రదర్శనలలో పంపాదించింది

వీరు ప్రదర్శించిన నాటకాలలో "ప్రతిధ్వనులు", "ఏం బతికాలు", "తథిలాలయం", "ప్రజా సేవకులు", "మనుషులొస్తున్నారు జాగ్రత్త", "మీ రైతే ఏంచేస్తారు" అనేవి బహుళ ప్రచారాన్ని పొందాయి.

పురాతన నాటక సంఘాల పద్ధతిలో పోకుండా, సామాన్య ప్రజలలోను, గ్రామీణ ప్రజలలోను హంగులు, ఆర్భాటాలు లేకుండా ప్రజా సమస్యలను ప్రతిబింబించే నాటకాలను ప్రదర్శించాలని ఉద్యమిస్తూపనున్న ఈ సంస్థ ఎన్నో కొత్త నాటకాలను ప్రదర్శించడానికి, ద్వారా నాటకరంగాభివృద్ధికి జరిగే కృషిలో హద్దు ఎంచుకోనాగల సమాదుపడుతుంది.

"ఆంధ్రజ్యోతి" విలేకరి,
అనంతపురం.

విదేశాలలో ఎన్. టి. ఆర్. తో చిత్ర నిర్మాణం

ప్రముఖ దర్శకుడు లంకేపల్లి ప్రకాశరావు అపిసీ ఆర్ట్స్ పతాకం క్రింద గ్రామీణ పట్టణ నేపథ్యంలో విదేశాలలో యన్. టి. రామారావు కథానాయకుడుగా తాజా కళాచిత్రాన్ని నిర్మించదలచినట్లు తెలిసినవారికి తెలిపారు. సినిమా పరిశ్రమలో నిర్మించే ఈ చిత్రం హాంగ్ కాంగ్, బాంకాక్, మలేసియా హాంగ్ కాంగ్, జపాన్‌లలో జరపదలచినట్లు ప్రకాశరావు చెప్పారు.



శ్రీ లంకేపల్లి ప్రకాశరావు

చిత్రసీమ

ఇవాళ చిత్రాలలో ప్రేక్షకులకు ఏదో కొత్తదనం కావాలి... రొటీన్ సబ్జెక్ట్స్ చూసి చూసి వాడు విసుగెత్తిపోయాడు అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం." అన్నారాయన.

గతంలో యం. జి. ఆర్. "తిరగం సుట్రియ వాలిబన్" (లోకం చుట్టిన వీరుడు) అనే చిత్రాన్ని విదేశాలలో నిర్మించి విజయం పొందిందనగదా ఇప్పుడు యన్. టి. ఆర్. తో మీరు నిర్మించబోయే చిత్రం కూడా ఆ కోవకు చెందినదేనా?" అని అడిగాను.

"కథా వస్తువు అదే కాకపోయినా ఆ పద్ధతిలోనే చిత్రం నిర్మించాలని మా అభిప్రాయం. ఇంకా ట్రీట్‌మెంట్ పూర్తి కాలేదు. త్వరలోనే మిగతా నటీనటులను ఎన్నుకొని, పాటల రికార్డింగ్ కూడా జరపవలదాం. విదేశాలలో షూటింగ్ నిమిత్తమై రామారావుగారితో చెప్పినపుడు- ఆయన సంతోషంతో "ప్రొడిడ్ బ్రదర్" అన్నారు. అయితే విదేశీ మారకద్రవ్యం ఇబ్బందులు కొన్ని వున్నా – అని పరిష్కారం కాగలవని నమ్మకం వాళ్ళున్నది అన్నారు తాతినేని ప్రకాశరావు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

ఖమ్మంలో నాగార్జున గ్రామీణబ్యాంకి ఆదర్శ కృషి

ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రజాసేవకాలి 1976 ఏప్రిల్ 30 వ తేదీ చిరస్మరణీయమైన రోజు. ఆ రోజున ఖమ్మంలో నాగార్జున గ్రామీణబ్యాంకి అవతరించింది. ఆనాటి వరకు ఎలువురు నాయకులు ప్రసంగిస్తూ ప్రజల జీవితంలో సూర్యోదయానికి నాంది కాగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సంవత్సరంతిరగకుండానే గ్రామీణ బ్యాంకి ఆర్థిక సహకార రంగంలో అద్భుతంగా అల్లుకుపోయి. వారి ఆశలను, ఆశయాలను విజయవంతం చేయుటమే కాక, జాతీయ స్థాయిలో భారత దేశపు కంటికి ఉత్తమ బ్యాంకిగా ప్రశంసలు. బహుమతులు అందుకోవడం, అటు సిబ్బందికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా గర్వకారణమనే చెప్పాలి.

బ్యాంకి ఒక సంవత్సరం స్వల్ప వ్యవధిలోనే 40 వేల మంది బలహీనవర్గాల వారికి 5 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందచేయడమేకాక, 2 కోట్ల రూపాయల డిపాజిట్లను రాబట్టగలిగింది. ఖమ్మం, నల్గొండ జిల్లాలలో ప్రస్తుతం 60 శాఖలు పని చేస్తున్నాయి

ప్రత్యేకించి వ్యావసాయక అవసరాలకు గాను 2½ కోట్లు అందించడమే కాక రైతులకు ఎంతల మీద 36 లక్షల రూపాయల బుణాలను అందించడం ద్వారా అధికోత్పత్తి సాధనకు బ్యాంకు ఎంతయినా చేయూత నివ్వగలిగింది. అవసరమైన పరికరాలు కొనలేని గ్రామీణ ప్రాంతాలలోని చేరువుత్తులవారు. చిన్న చిన్న వ్యాపారాలు నడుపుకునేవారు దాదాపు 10 వేల మంది బ్యాంకు అందచేసిన ఆర్థిక సహాయంతో ఇప్పుడు తమ కాళ్ళమీద తాము నిలబడగలుగుతున్నారు.

గ్రామీణ బ్యాంకు ఒక్క రోజున 30 లక్షల రూపాయల బుణాలను బలహీన వర్గాల వారికి పంపిణీచేసి, బుణాల పంపిణీలో రికార్డును స్థాపించినదే చెప్పాలి. ఈ ఆర్థిక సహాయాన్ని వస్తురూపంలో అందించడం జరుగుతున్న కారణంగా బుణాలపంపిణీ కార్యక్రమం ఒక ఉత్సవంలాగా వుంటుంది గత నెల 7వ తేదీన బ్యాంకు కార్యక్రమంచేసిన 30 లక్షల రూపాయల విలువకలిగిన టెర్పు అవులు, ఆయిల్ ఇంజన్లు, పాడి ఎద్దులు ఇతర వ్యావహారిక సామాగ్రిని ఖమ్మంలో ముఖ్యమంత్రి పంపిణీ చేశారు ఈ పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసిన పంపిణీ కార్యక్రమం పడువారి దృష్టిని ఆకర్షించింది. బ్యాంకు కేంద్ర కార్యాలయంలోనేకాక, శాఖల వద్ద కూడా బుణాలకోసం ప్రజలు ప్రతిరోజు బారులుతీరి వుంటారు. బ్యాంకు ప్రజాభిమానాన్ని విశేషంగా చూరగొన్న పనితనానికి ప్రజల నిదర్శనం.

బ్యాంకు పేరు ఎప్పుడూ పిలి వుంటుంది. బ్యాంకు అంటే ఏమిటో తెలియని. గిరిజన కుటుంబాల్ప్రాంతాలలో 19 శాఖలు ఏవి చేస్తున్నాయి. ఉదాహరణకి 50 మంది వున్న ఒక్క గ్రామాన్ని బ్యాంకు దత్తత తీసుకొని, అక్కడి వారు అనేక ప్రజా కార్య క్రమాలను ప్రారంభించారు. నిత్యం పప్పు వ్యాపారులు, పావుకాణాలు వంటి నకు బలి అయ్యే అమాయక గిరిజనులు ప్రజాసేవకుడి ఇదొక వరప్రసాదమని చెప్పారు కాబట్టి పనిచేస్తున్న చోట్లే పప్పు అపిసిల్లు మాయమాల గ్రామాలకు వెళ్ళి గిరిజనులకు తెలియచెప్పడం ద్వారా బ్యాంకి కార్యక్రమాలు కిరాణాల్లోపల కుగ్రామాలకు కూడా విస్తరిస్తున్నాయి. ఇప్పటివరకు 5 వేల మంది గిరిజనులకు 41 లక్షల ఆర్థిక సహాయాన్ని బ్యాంకి అందచేసింది.

పేద వర్గాల ప్రజలు ఆర్థిక సహాయాన్ని పొందడానికి ఇంతకాలం పెద్ద అవరోధంగా వున్న హామీలు, తనఖాల పద్ధతికి స్వస్తి చెప్పి, గ్రూప్ సెక్యూరిటీ పద్ధతిని గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టింది. అంతే కాదు. బుణం పొందడానికి పూర్తి చేయవలసిన పత్రాల సంఖ్యబాగా స్వల్పం. కేవలం ఒకటిరెండు పత్రాలమీద నింతకం చేస్తే సరిపోతుంది. పద్ధతిని ఇలా సులభీకరించడం కారణంగా పరికరాన్నుయి కూడా పర్యాయంగా బ్యాంకి సహాయాన్ని అందిపుచ్చుకోగలుగుతున్నారు. అయితే, నా హామీలకు సహాయం అందచేసే విషయంలో ఇతర బ్యాంకులు ఈనాటికి గ్రామీణ బ్యాంకి ఆదర్శాన్ని స్వీకరించకపోవడం శోచనీయం ఈ విషయంలో గ్రామీణబ్యాంకు ఛైర్మన్ శ్రీయన్. మూర్తిరావు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ, "బ్యాంకుల బుణాలకు ఎగనామం పెట్టేది లక్షల హామీలు ఇవ్వగలిగిన వారే. మాట నిలబెట్టుకోవడంలో హామీలు లేని వారి శాతమే ఎక్కువ. ఈ వ్యవస్థ తనది అనే భావాన్ని బలహీన వర్గాల వారిలో కలిగించ గలిగిన వారు ఏ హామీలతోను పనిలేదు" అన్నారు. శ్రీ మదిరిబాబు బ్యాంకి వ్యవహారాల నిర్వహణలో పనిచేయడం. సామాన్య ప్రజలతో కలిసిపోయే కలుపుగోలుతనం గలవాడు. నిగర్వి. గ్రామీణ బ్యాంకిని ప్రజల వద్దకు తీసుకొనివెళ్ళడంలో ప్రముఖంగా సారథ్యం వహించినవాడు.

ఖమ్మం గ్రామీణ బ్యాంకి తమిష్టత్తులో కూడా శాఖోపశాఖలుగా విస్తరించి సామాన్య ప్రజాజీవనంలో ప్రముఖ స్థానం వహించడానికి వారి సేవలు ఎంతయినా అవసరం మిగిలిన సిబ్బంది కూడా వారి ఆశయాలతో ఏకీభవించి పనిచేసేవారుగా వుండడం విశేషం.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి.
ఖమ్మం.

గుంటూరులో స్త్రీలకు చేతివృత్తులలో శిక్షణ

స్త్రీరిక వేళలో స్త్రీలకు చేతివృత్తులలో శిక్షణ కల్పే కార్యక్రమాన్ని నెహ్రూ యువక కేంద్రం చేపట్టింది కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రారంభించిన ఈ కేంద్రం సమాజాభివృద్ధిలో యువశక్తిని పెల్లుబికి నా ఫిక, ఆర్థిక, సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను కొద్దిపాటి నిధులతో ఏర్పాటుచేస్తుండడం ముదావహం

ప్రత్యేకంగా గృహిణులకు బాలికలకు ప్రత్యేకమైన శిక్షణలతో. బొమ్మల తయారీ, అల్లికపని, దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వడమేకాకుండా ప్రదర్శనలను జరిపి వాటికి మార్కెట్ ఏర్పాటుచేయడం గమనార్హం.

ప్రతి రోజు కేంద్రంలో ఉదయం 9 గంటలనుంచి ఒంటిగంటవరకు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి అయిదు గంటల వరకు శిక్షణఇస్తారు

ఇటీవల కేంద్రంలో జరిగిన ప్రదర్శన జిల్లా కలెక్టరు నరిమణి శ్రీమతి కందా ప్రారంభోత్సవం చేసి విజేతలకు బహుమతులను అందచేశారు

బొమ్మల తయారీలో శ్రీమతి ఏ వెంకట్రామమ్మ, కుమారి ఇ విజయకుమారి, ఇ యూపలక్ష్మి ప్లాస్టిక్ బాస్కెట్ తయారీలో శ్రీమతి వి. స్వర్ణ, కుమారి వి స్వర్ణ శ్రీమతి ఏ వెంకటరమణ, కుట్టు పనికి శ్రీమతి ఎం. విజయలక్ష్మి, కుమారి పి. జయలక్ష్మి, ఏ. వరలక్ష్మి దుస్తుల తయారీలో శ్రీమతి ఏ స్వర్ణ, ఎం కన్నాంబ కుమారి ఆర్ లలిత, శ్రీమతి జి కామేశ్వరి కుమారి ఇ లీల ప్రభృతులు ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రత్యేక బహుమతులను పొందారు.

హస్తకౌశలం ప్రదర్శించి సుందరాకారంగా తీర్చిదిద్దిన అనేక బుట్టబొమ్మలను ప్రదర్శించారు స్వాంజి దుస్తులతో, చెమికీ వీరలతో కుమారు 20 రూపాయలకు కొద్ది గంటల శ్రమతో తయారు చేసి ప్రతిదినం అరు రూపాయలు సంపాదించవచ్చని బహుమతి గ్రహీత శ్రీమతి వి వెంకట్రామమ్మ అన్నారు.

బొమ్మ చేయి మెడచుట్టూ స్వాంజి చొక్కాపైన నడుంనుంచి బుట్టి క్రిందగా బుచ్చిళ్ళలంగా వేయడం జరుగుతుంది దారంతో చుట్టూ బుట్టగా కుట్టి లోపలి వైపున దారాలు కుట్టి దారం కనపడకుండా చెమికీ బిళ్ళలతో కప్పారు.

ఇంట పనులు ముగించుకొని ఏడు ఏడు గంటలలో బొమ్మలు తయారు చేసి రోజు అరు రూపాయలు సంపాదించుకోవచ్చని శిక్షణ పొందుతున్న కుమారి ఇ విజయ కుమారి అన్నారు.

పిల్లలు, ఇనుక, ఇంకిమన్ను రసాయనాలతో విర్జిత మిశ్రమాన్ని తయారు చేసి కావలసిన రీతిలో అద్భుతస్థాయి తలపైన బుట్టను పంకతో అంటించి పూజా ప్రకారం అలంకారంచేసి బొమ్మ అతి అనుకొన్న విధంగా పూర్తి రూపం ఇస్తారు

ప్లాస్టిక్ పైపుతో రకరకాల బుట్టలు. హాంత్‌బాగ్‌లు తదితరమైన వస్తువులు తయారు చేస్తున్నామని కేంద్రంలో శిక్షణ పొందుతున్న శ్రీమతి ఏ స్వర్ణ అన్నారు

అనేక రకాల ముగులతో అల్లిక చేయవచ్చని అల్లికచేసే విధానాలు కొన్నిటిని ఆమె వివరించారు.

మామూలు ముడి, ఆపోజిట్ ముడి, పునిరిపిందెలముడి ఇంటూముడి అనేకమైన ముడులను ఆమె వివరించారు.

మామూలు ముడి : రెండు ముక్కల పైరులను వేరువేరుగా ముడిచి ఒకదానిలో మరొకటిని అడ్డంగా ముడిచి మొదటిముక్కపైకి ముడిని రెండోముడత ముక్క మొదటి ముడత మొక్కల్లో నుంచి తీసుకొంటూ గట్టిగాలాగి ముడివేయడమే మామూలు ముడి

ఇంటూముడి : సాధారణంగా ఇంటూ గుర్తు వచ్చే విధంగా అల్లే ఈ పద్ధతి బల్బ్ ఫ్లవర్ వాక్‌కు మాత్రమే వినియోగిస్తారు

గుంటూరు నెహ్రూ యువక కేంద్రంలో శిక్షణ పొందినవారు అల్లిన బుట్టలు, బొమ్మలు మొదలైన వస్తువులు

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి.
గుంటూరు

జన వాక్యం

కండక్టర్ల ప్రవర్తన

కండక్టర్ల ప్రవర్తనవలన ప్రజల ఇబ్బందులు పెరుగుతున్నాయి. దివి పలన ప్రజలలో "ఆర్ టి.సి "దన్నులంటే విముఖత భావం ఏర్పడుతున్నది

టిక్కెట్టు ఇచ్చినప్పుడే చిల్లర ఇవ్వకుండా దిగేటప్పుడు అడగమంటున్నారు. దిగేటప్పుడు అడిగితే చిల్లరలేదంటున్నారు.

దూరపు ప్రయాణం చేసేవారికే టికెట్లు ఇస్తున్నారు. దగ్గర స్టేజీలకు వెళ్ళవలసిన వారు కండక్టర్లు చిరాకుపడడంతో అవస్థపడుతున్నారు.

అమ్మ ఎక్కడానికైన బోర్డులు కూడా పెట్టడం లేదు. ఒక్కొక్కప్పుడు బోర్డులు తిరగేసి పెడుతున్నారు. విరక్తిరాన్యులేకాక అక్రమాన్యులు సైతం అమ్మ ఎక్కడికి వెడుతుందో తెలియక గాబరాపడుతున్నారు

ప్రజలపై న్యాయబాధ్యతం పోయేవరకు కండక్టర ప్రవర్తనకై అధికారుల మందలింపు అవసరమని మనవిచేస్తున్నాను.

కె వి యల్. నరసింహారావు, సామర్లకోట

ప్రమాదకరమైన చప్పా

విజయవాడ-నరసంగర్ జాతీయ రహదారిలో నరసంగర్‌కు 70 కిలోమీటర్ల దూరంలో పీనంపల్లి వద్దగల చప్టా మీద రెండు అడుగుల లోతున గోతులు ఏర్పడ్డాయి ఈ చప్టామీద ఆరు అంగుళాల వరకు నీరు ప్రవహిస్తున్న కారణంగా చప్టా మీద వున్న గోతులు రోజు ప్రయాణం చేసే వారికి తప్ప ఇతరులకు తెలియవు

ఈ చప్టా మీద ప్రయాణంచేసిన విహారయాత్ర బస్సులు కొద్దిలో తీవ్ర ప్రమాదం నుంచి బయటపడ్డాయి. కావున ఈ రాస్తామీద వచ్చే టూరిస్టు బస్సులవారు ఈ విషయం గమనించగోరుతున్నాము

ఎంతో రద్దీగల ఈ రహదారిలో పీనంపల్లి చప్టామీదగల గోతులు వెంటనే మరమ్మతుచేయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

కృష్ణంశెట్టి కనకయ్య,
పరుచూరు, ప్రకాశంజిల్లా.

మరుగుదొడ్లు లేని గ్రామం

గుత్తికి 10 కిలోమీటర్ల దూరంలోగల జనుమాళ్ళపల్లి గ్రామంలో దాదాపు 200 ఇళ్ళు వున్నాయి. హైస్కూల్, కళాశాల లేవు. ఆశ్రమం. హాస్టల్ ఉన్నాయి.

స్త్రీలకుగాని, హరిజనులకుగాని మరుగుదొడ్లు లేవు. ఈ గ్రామం జక్కలచెర్వు ఎండాయతిలో చేరినది జనుమాళ్ళపల్లి గ్రామంలో రాములవారి విగ్రహం ప్రతిష్ఠించేయాలని 11 ఎళ్ళ క్రితం గర్భగుడి నిర్మించారు ఇంతవరకు విగ్రహ ప్రతిష్ఠాపన జరగలేదు ఇ శంకరయ్య, గుత్తి

ప్రజలకు అందుబాటులో లెజిస్లేటర్లు

లెజిస్లేటర్లు బాలాలకు సంబంధించిన వర్గాలలో వుండడం లేదు. కనీసం సంబంధిత వర్గాలకి చెందిన గ్రామానికి కూడా సంబంధించినవారుగా వుండడంలేదు ప్రజల కష్టసుఖాలు చెప్పుకోవడానికి అందుబాటులో లేరు. ఎప్పుడు ఎక్కడ వుంటారో కూడా తెలియదు ఉపాధ్యాయులైన వారు చెప్పుకుందామంటే పోస్టల్ అడ్రస్ కూడా వుండదు ప్రభుత్వోద్యోగులైతే ఎవరి ఉద్యోగ కేంద్రంలో వారు వుండి, వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రత్యేక సౌకర్యాలు పొందుతున్న ఈ ప్రజాసేవకులు కూడా తప్పనిసరిగా అయా నియోజకవర్గ కేంద్రంలో నివసిస్తే ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి సావకాశం ఇచ్చినవారవుతారని మనవి చేస్తున్నాను.

కొప్పెర్ల వెంకట్రావు, కాకినాడ.

ఉయ్యూరు రోటరీక్లబ్ అపూర్వ సేవలు

ప్రజాసేవకు అవధులు లేవని నిరూపిస్తూ జిల్లా ఉయ్యూరు రోటరీక్లబ్బు పేరు పిస్తున్నది

కేసీపీ ప్రస్తుత ప్లాంట్ మేనేజరు శ్రీ ఇ. అగస్త్యేశ్వరరావు అధ్యక్షులు. శ్రీ ఎస్ బసవయ్య కార్యదర్శిగా 1974లో ఉయ్యూరు రోటరీ సంస్థ అవతరించినదాన నేటివరకు ప్రజాహిత కార్యక్రమాలపాలు ఒకూరు లక్షపాతిక వేల రూపాయలను వెచ్చించి రికార్డును నెలకొల్పుతున్నారు.

వీరు ఆదర్శ పంచాయతీ గుంటూరు గ్రామంలో 1974 నవంబరులో ఉచిత వైద్య కేంద్రాన్ని నెలకొల్పి పదివేల రూపాయల విలువగల మందులను వారి పంచవర్ష కాలంవరకు విజయవంతంగా దానిని నిర్వహించారు. వారానికి ఒక డాక్టరు అక్కడ వైద్యసేవ చేసేవారు

అంతేకాదు, తేయరోగులను బందరుకు, మంగళగిరికి; కేన్సర్ వ్యాధి గ్రస్తులను హైదరాబాద్‌కు క్లబ్ ఖర్చుతో పంపేవారు. ఈ కార్యక్రమం ఇప్పటికీ కొనసాగుతున్నది

స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద ఈ రోటరీ క్లబ్బువారు పెక్కుమంది పేద నిరుద్యోగులకు, పేదపిల్లలకు, అనాథలకు, వికలాంగులకు వడ్డీలేకుండా అప్పులిచ్చి వారి కాళ్ళపై వారు బ్రతికేట్టు బుణ సౌకర్యాలను కల్పించారు. ఈ పథకం కూడా నేటికీ కొనసాగుతున్నది.

ఉయ్యూరులో వారు 1975 ఏప్రిల్ ఎనిమిది తేదీ నుంచి పక్షంరోజులపాటు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరాన్ని పెద్ది ఎత్తున నిర్వహించి 1,600 మందిని పరీక్షించి 126 మందికి ఆపరేషన్‌లు చేసి, వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను ఇచ్చారు ఇన్ని రోజులూ వారికేకాక, వారివెంట వచ్చినవారికి పయనం రోజువారీ భత్యాలను, చపతులను ఉచితంగా కల్పించారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టరు కె. శివరామకృష్ణయ్య ఈ శస్త్ర చికిత్సలకు ఆధ్వర్యం వహించారు.

ఉయ్యూరు, చుట్టుప్రక్కల గ్రామాల పాఠశాలలలోని పేద విద్యార్థులకు ఉచితంగా వీరు పుస్తకాలను, దుస్తులను ఇవ్వడమేకాక, నిర్విఘ్నంగా వారి చదువు కొనసాగింపుకు, ప్రతిభావ్యుత్పత్తుల పెంపుదలకు స్కాలర్‌షిప్‌లను కూడా ఇస్తున్నారు. ఇది కొనసాగుతున్నది.

తమ సేవాభావంతో, విస్తృత కార్యక్రమాలతో అనవరతం కృషి చేస్తూసత్కీర్తిని అభిమానాన్ని చూరగొన్న శ్రీ అగస్త్యేశ్వరావును, శ్రీ బసవయ్యను రోటరీ క్లబ్ అధ్యక్షి, కార్యదర్శులుగా మరల పన్నిన్నారు.

ఈవారి రోటరీ ఆరోగ్య కేంద్రాన్ని ఉయ్యూరులోనే ఏర్పాటు చేశారు. ఇది నిర్విఘ్నంగా వారం వారం కొనసాగుతున్నది.

ఉయ్యూరులోని పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఎనిమిది వేల రూపాయల ఖర్చుతో రకత మంచినీటి సరఫరా పథకాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ వల్లభనేని వీరభద్రరావు సహకారంతో ఎడు వేల రూపాయల వ్యయంతో టపిన్ షెడ్‌ను నిర్మించారు.

వీరు శ్రీ దేవినేని రాధాకృష్ణారెడ్డి కుటుంబం సహకారంతో 12 వేల రూపాయల ఖర్చుతో చలివేంద్రపాలెంవద్ద బస్సు ప్రయాణీకులకు విశ్రాంతి భవనాన్ని నిర్మించారు.

డాక్టరు ద్విజేంద్రబాబు అధ్యక్షులు. శ్రీ అరి. రాజగోపాలన్, శ్రీ ఎన్. ఎస్. చంద్రశేఖరరావు కార్యదర్శులుగా క్లబ్బుకు నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించగానే కపిలేశ్వరపురంలోని పరిషత్తు హైస్కూలు ఆవరణంలో ఎనిమిది వేల రూపాయల వ్యయంతో రకత మంచినీటి పథకాన్ని అమలుపరిచారు. ఇందుకు ఆ గ్రామీణులతోపాటు విజయవాడ ప్రతాప్ ఇండస్ట్రీస్ వారుకూడా సహకరించారు.

1976 అక్టోబరులో ఉయ్యూరులో వారు ఉచిత కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని పెద్దపెట్టున నిర్వహించి 830 ఆపరేషన్‌లను చేయించి రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షీల్డ్‌ను పొందారు. ఈ కార్యక్రమానికి 12 వేల రూపాయలను వ్యయపరచారు.

ఈ సంవత్సరం డాక్టరు వీరంకి నాగేశ్వరరావు అధ్యక్షులు. శ్రీ బోడెంపూడి ఆంజనేయులు కార్యదర్శిగా గల రోటరీ క్లబ్బు నూతన కార్యవర్గంవారు తొలిగా మూడు వేల రూపాయల వ్యయంతో ఉయ్యూరు హరిజనవాడకు ప్రజల రాకపోకల సౌకర్యార్థం కాలిబాట వంతెనను నిర్మించి, కడచిన జూలై 14వ తేదీన దానికి ప్రారంభోత్సవం చేయించారు.

అయినపూడు, దోళపూడి అగ్నిబాధితులకు వీరు సుమారు ఏడువేల రూపాయల ఖర్చుతో వాసాలను, తాటాకును ఇచ్చారు.

గురుపూజ సందర్భంగా ఇటీవలే వీరు ఆదర్శఉపాధ్యాయులు శ్రీ వల్లభనేని ప్రభాకరరావును ఘనంగా సన్మానించారు.

పెనమకూరు హైస్కూలులో వీరు గ్రామీణుల సహకారంతో ఎనిమిదివేల రూపాయల ఖర్చుతో మంచినీటి పథకాన్ని నిర్మించారు.

శ్రీ పాలడుగు వకీరయ్య సహకారంతో వీరు ఆనందపురంలోని మిషన్‌వారి ప్రాథమిక పాఠశాలకు పాకను నిర్మించారు.

అంతేకాదు ఉయ్యూరు లేబర్ కాలేజీలో, సి. బి. ఎం. హైస్కూలులో, తొట్లవల్లూరు పాఠశాలలో మంచినీటి వంపులను వేశారు.

గోపవరాపాలెం

'పిచ్చి కేకలు మానివేసి ధైర్యం వుంటే వచ్చే మార్చి ఎన్నికలలో తేల్చుకోండి'

—గన్నవరం సభలో మార్క్సిస్టుపార్టీకి శ్రీ వెంగళరావు సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 22 — సిద్ధాంతాల ప్రాతిపదికపై కాక, కాంగ్రెసుపై ద్వేషంతో చేతులు కలుపుతున్న జనతా మార్క్సిస్టు పార్టీల ఓటమి ఈసారి కూడా తప్పదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు దృఢవిశ్వాసం వెలిబుచ్చారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభమైందని సూచే విధంగా గన్నవరంలో నేడు జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మార్క్సిస్టుపార్టీని, ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ పి. సుందరయ్యను అత్యంత విశితంగా విమర్శించారు.

శ్రీ సుందరయ్య ఇటీవల తేలప్రోలు సభలో చేసిన ప్రసంగాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు పిచ్చికేకలు వేస్తే, గోడల మీద వ్రాస్తే తమ ప్రభుత్వం పోదని ఆయన అన్నారు.

తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు, కేకలు వేస్తే ప్రభుత్వాలు పోతే జ్యోతిబసు ప్రభుత్వం తెల్లవారేటప్పటికి వుండేది. దమ్ములు వుంటే మార్చిలో జరిగే ఎన్నికలలో పోటీ చేయండి ప్రజలు ఎవరిని గెలిపిస్తారో తేల్చుకుందాం అని ముఖ్యమంత్రి సవాలు విసిరారు

కడదిన నాలుగేళ్ళుగా కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన కృషి ప్రజలు విస్మరించలేరని, కాంగ్రెసును మళ్ళీ ఆదరించగలరన్న దృఢ విశ్వాసాన్ని శ్రీ వెంగళరావు వ్యక్తంచేశారు పార్లమెంటు ఎన్నికలలో దేశం అంతా ఒకటైన పోతే మన రాష్ట్రంలో 42 సీట్లకు 41 సీట్లు కాంగ్రెసుకే ప్రజలు ఇచ్చారు గన్నవరం మార్క్సిస్టులకు కంచుకోట అది కూడా అప్పుడు ఓడ్డలయింది అని ముఖ్యమంత్రి అంటూ కాంగ్రెసును గెలిపించి నందుకు గన్నవరం ప్రాంతం ప్రజలను అభినందించారు.

గన్నవరానికి ఎల్లప్పుడు బయటి వ్యక్తి అభ్యర్థిగా వుంటున్నారని, ఈసారైనా స్థానికుడికి అవకాశం ఇవ్వాలని కొందరు కోరారని, ఆ కోర్కెను తాము మన్నించగలమని ముఖ్యమంత్రి హర్షధ్వానాల మధ్య హామీ ఇచ్చారు బాగా, ఆలోచించి ఒక వ్యక్తి పేరును సూచించవలసిందని ఆయన వలహా ఇచ్చారు.

మార్క్సిస్టులు మళ్ళీ గన్నవరంలో పోటీచేస్తే తిరస్కరిస్తే అయ్యేట్టు ఓడించండి అని ఆయన విజ్ఞప్తి చేశారు కాంగ్రెసులో దెబ్బలాటలు వున్నాయన్న ఆశ పెట్టుకోవలదని ఆయన హెచ్చరించారు

ఆంధ్రదేశంలో తలయెత్తి మాట్లాడే హక్కు, ధైర్యం జనతా, మార్క్సిస్టు పార్టీలకు లేదని తలకిందులుగా తవ్వు చేసినా పోయినసారి వాడు గెలవలేక పోయారని ఈసారి కూడా అంతే అని ఆయనఅన్నారు

విజయవాడలో మార్క్సిస్టు అభ్యర్థికి డిపాజిట్ పోయింది. ఇప్పుడు జనతా పార్టీ అభ్యర్థిగా వున్న శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ లక్ష్మీ మరి వందవుడు ఓడిపోయారు. వీళ్ళంతా మళ్ళీ తయారవుతున్నారు. వారి వల్ల విశ్వాసంలేదని ప్రజలు మళ్ళీ రుజువు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి విరోధకమైన జనతా పార్టీతో చేతులు కలిపిన మార్క్సిస్టు పార్టీ గంగలో కలిసిపోతుందని ఆయన హెచ్చరించారు జనతా పార్టీ ఒక అతుకులబొంత, దానితో కత్తిసుట్టి పార్టీ చేరింది వీళ్ళకు ఒకరి కొకరికి ఎదురు కాంగ్రెసు జనతా పార్టీలు ఒకచేపట అయితే జనతాను సమర్థిస్తారట సిద్ధాంతాలపై విశ్వాసం లేదు

కలయిక ఇది వీరి మాటలను నివి ప్రజలు మోసపోరు. జనతా పార్టీకి ఒక విధానం వుందా? ధాని ఆర్థిక విధానం ఏమిటి? పేదలకు వారు ఏమి చేయబోతున్నారు? అటువంటి విధానం లేని పార్టీని సమర్థిస్తే గంగలో కలవక ఏమవుతారు? అని ముఖ్య మంత్రి ప్రశ్నించారు. జనతాతో చేతులు కలిపిన మార్క్సిస్టుపార్టీని ఆయ్యారు గ్రామంలో ఆ పార్టీ అభిమానులు తిరస్కరించారని ఆయన అన్నారు.

"మార్క్సిస్టులు ఇంత కాలం ప్రజలను మోసం చేశారు. అభివృద్ధి విరోధకులతో వారు చేతులు కలిపారు- దౌర్జన్యంతో, హింసతో ప్రజలను భయపెట్టి పారిదాలను కున్నారు అయితే వారు నెవ్వులు కాలేరు. ఏ రాష్ట్రం చేయని మంచి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసింది. కుప్పకూలాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. కడదిన నాలుగేళ్ళు రాష్ట్రానికి స్వర్ణయుగం ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వం కృషిని విస్మరించరు" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి ఉద్వేగపూరితంగా చేసిన రాజకీయ ఉపన్యాసాన్ని వరకు హాజరైన వేలాది ప్రజానీకం అవక్తితో విన్నారు. పెక్కుమంది కాంగ్రెసు కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెసు అనుకూల, మార్క్సిస్టు వ్యతిరేక నినాదాలు, కేకలు వేశారు

సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రేవాల బుచ్చిరామయ్య శ్రేష్ఠి అధ్యక్షత వహించారు. మంత్రులు శ్రీ పి. వరదారెడ్డి, శ్రీ ఏసుమోలు వెంకట్రావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ జలగం కొండలరావు, శ్రీమతి చెన్నుపాటి విద్య ప్రసంగించారు, గన్నవరం సర్పంచ్ శ్రీ తాన్తి వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు.

అంతకుముందు గన్నవరంలో అపూర్వమైన రీతిలో శ్రీ వెంగళరావుకు స్వాగతం లభించింది. మేళతాళాలతో ఊరేగించారు. వర్సంచ్ శ్రీ తాన్తి వెంకటేశ్వరరావు, వి.ఎ.ఎ బ్యాంకి డైరెక్టరు శ్రీ మూల్పూరు వెంకటేశ్వరరావు కాంగ్రెసు, యువజన కాంగ్రెసు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

తొమ్మిది లక్షల అప్పుతో నిర్మించిన రక్షిత నీటి పథకం ఇతరకానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వెలివల నీతారామయ్య గృహంలో కృష్ణాజిల్లా పేద ప్రజల కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. శ్రీ రేవాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠి అధ్యక్షత వహించారు. శ్రీ కోనేరు రంగారావు స్వాగతం పలికారు. శ్రీ పిళ్ళా వెంకటేశ్వరరావు విసితివ్రతం సమర్పించారు.

కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతాలకు నీటి సరఫరాకు జరుగుతున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. గన్నవరంలో 50 పడకలతో ఆసుపత్రి నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు మంత్రి శ్రీ వరదారెడ్డి కూడా ప్రసంగించారు.

జిల్లా పరిషత్ హైస్కూలు స్వర్ణోత్సవ భవనాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన సభ జరిగింది. స్వర్ణోత్సవ సంఘం తరపున డాక్టరు వి. ఎల్. రాయుడు స్వాగతం పలికారు

ధర్మల్ స్టేషన్ నీటిని మైలవరం, గన్నవరం ప్రాంతంలో అయిదారు వేల ఎకరాలకు ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు రాష్ట్రాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేయడానికి ఈ నాలుగేళ్ళుగా తాము కృషిచేశామని, భగవంతుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నామని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రులు శ్రీ వి వరదారెడ్డి, శ్రీ ఏసుమోలు వెంకట్రావు కూడా ప్రసంగించారు,

శ్రీ దతుర్వేదుల నరసింహం ముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించారు. శ్రీ ముక్కామల నాగభూషణం వందన సమర్పణ చేశారు.

శ్రీ సుందరయ్య కలకత్తా, ఢిల్లీలలో తిరిగి ఇక్కడకు వచ్చారని, ఆంధ్రప్రదేశ్‌లో మార్క్సిస్టు పార్టీని ఉద్ధరించడానికి పూనుకొన్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. గన్నవరం కు ఎం. ఎల్. ఎ గా వుండి ఆయన ఏమి సాధించారు? కాంగ్రెసును విమర్శించడం మినహా ఆని ముఖ్యమంత్రి విమర్శించారు. గన్నవరం తమకు కొత్త కాదని, ఆయనకంటె ముందే తాము గన్నవరంలో రాజకీయాలు నేర్చుకున్నామని అన్నారు.

మెక్సికో అధ్యక్షుని సతీమణి మదామ్ లోపెజ్ పోర్టిలో తన ఇద్దరు కుమార్తెలతో సహా మొన్న న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకున్నప్పటి చిత్రం

"గృహ నిర్మాణానికి బ్యాంకులు ఆర్థిక సహాయం చేసే అవకాశం లేదు"

—ఆర్థిక మంత్రి శ్రీ పటేల్ స్పష్టీకరణ

బొంబాయి, అక్టోబరు 23— ప్రజలకు గృహ నిర్మాణానికి వాణిజ్య బ్యాంకులు ఆర్థిక సహాయం చేసే అవకాశాలు లేవని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ చెప్పారు

పారిశ్రామిక పరపతి, పెట్టుబడిసంస్థ ఏర్పాటు చేసిన గృహనిర్మాణ ఆర్థిక సహాయసంస్థకు శ్రీ పటేల్ ప్రారంభోత్సవం చేస్తూ సాంఘికమార్పు వల్ల మొగ్గ తొడుతున్న బ్యాంకింగ్ వ్యవస్థ గృహ నిర్మాణానికి ఆర్థికసహాయం చేయాలని కొంతమంది అభిప్రాయ పడుతున్నారని ఆయన అన్నారు.

అయితే ఈ అభిప్రాయాన్ని తాను బలపరచడంలేదని, ఎందువల్లనంటే ఇది ద్రవ్యోల్బణం మరింత పెరగడానికి తోడ్పడుతుందని శ్రీ పటేల్ చెప్పారు.

అంతేగాకుండా గృహనిర్మాణానికి ఎక్కువ వ్యయం కావడంలో ఋణాలను తిరిగి చెల్లించడానికి ఎక్కువ వ్యవధి అవసరం కాగలదని, బ్యాంకులు స్వల్పకాలిక ఋణాలను ఇవ్వగలవని కాని దీర్ఘకాలిక ఋణాలను ఇవ్వజాలవని శ్రీ హెచ్. ఎం. పటేల్ స్పష్టంచేశారు

దేశంలో గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం ఏర్పాటుచేసిన గృహ, పట్టణాభివృద్ధి సంస్థ పరిశీలించగలదని శ్రీ పటేల్ పేర్కొన్నారు.

ఈ సంస్థ ఇండియాలోని నూరు పట్టణాలలో గృహ నిర్మాణాన్ని చేపట్టిందని ఈ పథకాలకు 200 కోట్ల రూపాయలు అప్పు కాగలదని శ్రీ పటేల్ తెలియజేశారు

శ్రీమతి గాంధి వచ్చే 29 నుంచి తమిళనాడులో పర్యటన

న్యూఢిల్లీ అక్టోబర్ 23 — శ్రీమతి ఇందిరా గాంధి తమిళనాడులో అక్టోబరు 29, 31 తేదీలలో పర్యటిస్తారని శ్రీ ఎ ఆర్. అంటూలే తెలియజేశారు

తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ జి కె మూపనార్ ఆహ్వానంపై శ్రీమతి గాంధి తమిళనాడులో పర్యటిస్తున్నట్లు ఆయన చెప్పారు.

మద్రాసు మదురై, తిరుచి, చెంగల్‌పట్టు ఎట్టణాలలో బహిరంగ సభలలో ఆమె ప్రసంగిస్తారు

ఆదోనిలో పోలీసు కాల్పులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆదోని, అక్టోబర్ 23— ఆదోని పట్టణంలో నిన్న సాయంత్రం రాళ్ళుపెట్టుతున్న గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పగోళ్లు గాలిలోకి కాల్పులు జరిపారు

కొన్ని ప్రాంతాలలో నిన్న సాయంత్రం 4-00 గంటల నుంచి 48 గంటల పాటు కర్ఫ్యూ విధించారు

అల్లర్లు జరిగిన ప్రాంతాలలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు అల్లర్ల కారణంగా ఆర్ టి సి బస్సులు రాకపోకలు నిలిచిపోయాయి

రైళ్ళు మాత్రం మామూలుగా నడుస్తున్నాయి. ఎలుపురు స్త్రీలు, పిల్లలు ఆదోని నుంచి మరొక పట్టణానికి తరలి వెడుతున్నారు

ఆదోనిపట్టణం వీధులు నిర్మానుష్యంగా వున్నాయి పరిస్థితిని అదుపులోకి తీసుకొనిరావడానికి పోలీసులు యత్నిస్తున్నారు

కలెక్టర్, పోలీసుడివ్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎట్టణంలో వున్నారు నిన్న రాత్రి నుంచి నేటి ఉదయం వరకు ఎలాంటి సంఘటనలు లేవు

కర్నూలు నుంచి "ఆంధ్రజ్యోతి" విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు

గత రాత్రి ఆదోనికి కర్నూలు నుంచి సాయుధ రిజర్వ్ పోలీసులను తరలించారట. ఇప్పటికే ఆదోనిలో 200 మంది పోలీసులు వున్నారు

జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ టి ఎస్ ఎస్ స్వామి నేడు ఎత్తికల వారితో మాట్లాడుతూ ఆదోనిలో పరిస్థితి అదుపులో వున్నదని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు

అంతర్రాష్ట్రమైన హరిజన మహిళ ప్రత్యక్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వెలూరు, అక్టోబరు 23— ఆత్మకూరు తాలూకా నారాంపేట గ్రామానికి చెందిన ఒక హరిజన మహిళ శ్రీమతి అచ్చమ్మపై కొంతమంది ఇటీవల ఒక కిట్టుకథను కల్పించారు

శ్రీమతి అచ్చమ్మ నారాంపేట గ్రామంలో కొన్ని రోజులు కనపడని కారణంగా ఆ గ్రామంలోని ప్రత్యర్థులు స్థానిక కావనపట్టుడు. అతని అనుచరుల సహాయంతో ఆమెను అంతర్ధానం చేశారని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు

అయితే శ్రీమతి అచ్చమ్మ ఆత్మకూరు గ్రామానికి వచ్చి తన జ్యూడిషియల్ మజిస్ట్రేట్ ముందు తనను అంతర్ధానం చేశారన్న ఆరోపణ అవాస్తవమని, వ్యక్తిగత కారణాలపై తాను బెంగుళూరు వెళ్ళివచ్చినట్లు సాక్ష్యం ఇచ్చింది. ఈ లోపల ప్రత్యర్థులు ప్రధాన మంత్రికి, ముఖ్యమంత్రి తదితరులకు శ్రీమతి అచ్చమ్మ అంతర్ధానంపై టెలిగ్రాములు ఇవ్వడం వగైరాల ద్వారా ఎంతో గడబిడ చేశారు

"కులసంఘాల కార్యక్రమాలను రాజకీయాలతో ముడిపెట్టరాదు"

గుంటూరులో మంత్రి పల్లా వెంకట్రావు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 23— తెలగ తదితర కుల సంఘాల కార్యక్రమాలను రాజకీయాలతో ముడిపెట్టకుండా సాంఘిక సేవ, విద్యాభివృద్ధి తదితర కార్యక్రమాల సాధనకు కృషిచేసి, సమాజంలో కుల, మత, వర్గ సామరస్యాన్ని పాదించాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పల్లా వెంకట్రావు పేర్కొన్నారు ఉద్బోధించారు

నేటి ఉదయం ఇక్కడి పర్‌కురి కృష్ణ వెంకటరెడ్డినాయుడు తెలగ హాస్టలు ఆవరణలో పర్‌కురి వెంకటరెడ్డి స్కూల్ భవనాలను మంత్రి శ్రీ పల్లా వెంకటరావు ప్రారంభోత్సవం చేశారు

కీర్తిశేషులు పర్‌కురి వెంకటరెడ్డి సేవలను ఆయన ప్రశంసిస్తూ, రాజకీయాల కారణంగా వివిధ కులసంఘాలలో సంఘర్షణ రావచ్చునని, అందువలన వారి మధ్య సామరస్యం అవసరమని మంత్రి అంటూ 26 రోజులలో భవన నిర్మాణం చేసిన స్కూలు కమిటీని ఆయన అభినందించారు

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య పర్‌కురి వెంకటరెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న కాలేజీ కి హాస్టల్ బ్లాక్కునేవున్న ఖాళీ స్థలాన్ని సమకూర్చడానికి తాను కృషి చేయగలనని హామీఇస్తూ, దానికై వెంటనే తగుచర్యలు తీసుకోవలసిందిగా మునిసిపల్ కమిషనర్‌ను ఆయన కోరారు. మట్టి పనులకు అయిదు లారీలను కూడా ఉచితంగా ఇవ్వగలనని ఆయన హామీ ఇచ్చారు

స్కూలు కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ కె అప్పారావుదొర ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని 21 జిల్లాలలోని 28 లక్షల గిరిజనుల అభివృద్ధికి తాము కృషిచేస్తున్నామని, వారితోపాటు వెనుకబడిన తెలగ ప్రజలకు కూడా ప్రభుత్వం సహాయం చేయాలని ఆయన కోరారు.

సమావేశంలో డి ఇ ఓ శ్రీ బి. వసంతకుమార్ శ్రీయుతులు ఎ. వెంకటస్వామి కె కృష్ణారావు నాయుడు, బాల కోటయ్య, యు కోటేశ్వరరావు జి. నరసింహారావు ఏ ఎస్ ఆర్. అంజనేయులు తదితరులు ప్రసంగించారు.

శ్రీ డి కోటేశ్వరరావు కళాశాల నిర్మాణానికి అయిదు వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు

కౌంటర్ శ్రీ కె. గోపాలరావు స్వాగతం పలికారు శ్రీ నరహరి శంకరయ్య వందన సమర్పణ చేశారు

సంజయ్‌రాకసందర్భంగా విరాళాలు: పోలీసు అధికారుల సస్పెన్షన్

కర్నూల్, అక్టోబరు 23—గత జనవరిలో సంజయ్ గాంధి కర్నూల్ రాక సందర్భంగా విరాళాలు వసూలు చేసినందుకు ఒక ఇన్‌స్పెక్టరుతో సహా నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసినట్లు కర్నూల్ ఎస్ పి శ్రీ లక్ష్మణ్ మొన్న విలేకరులకు తెలియచేశారు

పబ్లిసిటీ దర్యాప్తు ప్రాతిపదికగా వారిపై సమగ్రమైన కేసును బట్టి పై చర్య తీసుకొన్నట్టు ఆయన చెప్పారు.

సస్పెండయిన మిగిలిన అధికారులలో ఇద్దరు ఎ ఎస్ ఐ లు, ఒక హెడ్ కానిస్టేబుల్.

పరిదయం వున్న శ్రీల గోంతులతో రికార్డుచేసిన టేపును ఉపయోగించడం ద్వారా ఈ అధికారులు కొందరు దసంతుల నుంచి డబ్బు వసూలు చేశారని ఆరోపణ వుంది

మహాసాగరం నుంచి పర్వతాగ్రానికి" సాహస యాత్ర పరిసమాప్తి

నందప్రయాగ, అక్టోబర్ 23— "మహాసాగరం నుంచి పర్వతాగ్రానికి' అనే పేర ఎడ్మండ్ హిల్లరి నాయకత్వాన సాగిన సాహస యాత్రా బృందంలోని ఇద్దరు సభ్యులు 1,600 మీటర్ల ఎత్తుగల "నందా దేవి" ను కనిపిస్తే మంగళవారం అధిరోహించడంతో, ఈ సాహసయాత్ర ముగిసినట్టు ఇక్కడికి ఆలస్యంగా అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది. ఇందో న్యూజిలాండ్ సంయుక్త బృందం ఈ సాహసయాత్ర నిర్వహించింది.

ఈ బృందంలోని పీటర్. పిన్ విల్సన్ అనే ఇద్దరు పర్వతాన్ని అధిరోహించి పర్వతాగ్రంపై గంగా జలాలను వల్లజంలో 59 రోజులుగా సాగిన ఈ సాహస యాత్ర ముగిసింది

సాహస యాత్రకు నాయకత్వం వహించిన ఎడ్మండ్ హిల్లరి పర్వతాన్ని అధిరోహిస్తూ అవస్తుడు కావడంతో, తానై పర్వతాగ్రానికి చేరలేక పోయాడు.

రాష్ట్ర హైకోర్టు జడ్జీలకు సుప్రీంకోర్టు సర్క్యులర్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 22— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులకు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ నుంచి రెండు సర్క్యులర్లు వచ్చినట్టు తెలుస్తున్నది. ఒకటి మద్యపానం గురించి, రెండవది కేసులు త్వరగా పరిష్కరించవలసిన ఆవశ్యకత గురించి, ఆ సర్క్యులర్లు వచ్చాయి.

రెండవ సర్క్యులర్ పరిశీలించడానికి న్యాయమూర్తులు తమ సంఘం ఒకటి ఏర్పాటు చేస్తారు

మద్యపానం గురించి వచ్చిన సర్క్యులర్‌పై హైకోర్టు న్యాయమూర్తులు నిరసన వెలిబుచ్చనున్నారని విధి వివరాలు తెలిసిన వారు అభిప్రాయపడ్డారు. పరిశీలించి హైకోర్టు చరిత్రలో ఇంతవరకు న్యాయమూర్తులెవరూ మద్యపాన ప్రచారంతో వ్యవహరించలేదని కాబట్టి, ఈ విషయంలో సుప్రీం కోర్టు నిర్ణయం సైతం ఆక్షేపణీయమని న్యాయమూర్తులు భావిస్తున్నారు

శ్రీమతి గాంధి వర్గీయుల ఒత్తిడులకు తలొగ్గరాదని శ్రీబ్రహ్మానందరెడ్డి నిర్ణయం?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 22— శ్రీ బ్రహ్మానందరెడ్డిని తొలగించేందుకు ఎ ఐ. సి సి. ప్రత్యేక సమావేశానికై రిక్విజిషనిస్టులు తమ నోటీసు పంపే రోజు సమీపిస్తున్న కొలది శ్రీ రెడ్డి ఏకాకిఅవుతున్న మాచవలు కానవస్తున్నాయి రాజీ గురించి మాట్లాడుతున్న కాంగ్రెసు నాయకులకు ఆయన దూరమౌతున్నారు.

ప్రస్తుత వివాదం ఎలా పరిణమించినప్పటికీ శ్రీమతి గాంధి మద్దతుదార్లు ఒత్తిడికి లొంగిరాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థిర సంకల్పంతో వున్నట్లు ఆయనకు సన్నిహితులైన వారిద్వారా తెలుస్తున్నది.

పార్టీ అధ్యక్ష పదవిలో, వున్న వారిని తొలగించడానికి పార్టీ నిబంధనావళిలో నిబంధన ఏదీలేదు. ఒత్తిడివల్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేస్తే కన్వీనర్ రిక్విజిషనిస్టులు పార్టీ నియమావళి ప్రకారం చేయగలిగిందేమీ లేదు.

ఒక వేళ పార్టీలో చీలిక సంభవించినా ఎన్నికల చట్టం ప్రకారం పార్టీ అసులు, ఎన్నికల చిహ్నం, పార్లమెంటులోను శాసనసభలలోను మెజారిటీకల వర్గానికే చెందుతాయి.

ఈ కారణంవల్లనే శ్రీమతి గాంధి మద్దతుదార్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు వివిధ రకాల రాజీ ప్రతిపాదనలు చేయడం ప్రారంభించారు.

శ్రీమతి గాంధి వైపు కూడా కొంత సడలిపట్టు శ్రీ రెడ్డి, శ్రీ దేవరాజ్‌లకు ఆమె దేవరా శుభాకాంక్షలు తెలుపడంతో వ్యక్తమౌతున్నది పాత్రికేయులతో తనకు సన్నిహితులైన వారితో ఆమె ఇష్టాగోష్ఠి జరుపుతున్నారు.

19 తేదీ ప్రధాని పదవికై యత్నిస్తున్న సమయంలో అన్ని వర్గాలవారి మద్దతు అవసరమని భావించిన సందర్భంలో ఆమె ఇలాంటి సమాలోచనలు జరుపుతుండే వారు

పార్లమెంటు సభ్యుడు శ్రీ డి పి. సింగ్ నివాసంలో శ్రీమతి గాంధి ఇష్టాగోష్ఠి సమావేశం 90 నిముషాల సేపు జరిగింది దానిలో పాల్గొన్న జర్నలిస్టులతో అధిక సంఖ్యాకులు సంజయ్ శుక్లా ముఠా దౌష్ట్యాలకు గురయినవారే

పార్టీలో చీలిక నివారించాలని కొందరు సీనియరు నాయకులు కాంక్షిస్తున్నారు. శ్రీ ఏ సుబ్రహ్మణ్యం. శ్రీ స్వర్ణ సింగ్ ఆ వర్గంలో వున్నారు

శ్రీమతి ఇందిరాగాంధికి అనుకూలమైన రాజీప్రతిపాదనను వారెంతవరకు పాదించగలరనేది. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎంత మేరకు తలొగ్గుతారనే దానిపై ఆధారపడి వున్నది.

శ్రీమతి ఇందిరాగాంధికి తలొగ్గడంకన్నా వీగిపోవలసివచ్చినా తుదివరకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రతిఘటిస్తారని ఆయనపై అభిమానులు, మిత్రులు ప్రతిపాదించినట్లు ఆయన సమాధానాలవల్ల వ్యక్తమౌతున్నది.

కేంద్రంలో అయినా రాష్ట్రాలలోనైనా ఆయా కాంగ్రెస్ నాయకులు ఆలోచించే పైకి రికి ప్రేరణ ఏమిటనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది స్వప్రయోజనమే అట్టి ప్రేరణ అని కాంగ్రెస్ వర్గాలలో ఒక పరిశీలకుడు సమాధానమిచ్చారు శ్రీమతి ఇందిరా గాంధి ఎత్తు గడలకు తలొగ్గడం కన్నా, ఆదర్శాలకై పోరాడి వాటికై బలి అయినా సంతృప్తి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంక్షి కావచ్చునని ఆపరిశీలకుడు పేర్కొన్నారు

గుంటూరు సబ్‌జైలులో లాఠీ చార్జీలపై న్యాయ విచారణ

పౌర హక్కుల కార్యాచరణ కమిటీ కార్యదర్శి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 22— ఈ నెల 13, 14 తేదీలలో గుంటూరు పట్ట్ జైలులో బైదీలపై జరిపిన లాఠీ చార్జీలపై విచారణ జరిపించి, దీనికి బాధ్యులైన వారిని శిక్షించవలసిందిగా కోరుతూ శ్రీ పేదాలం కృష్ణమూర్తి, శ్రీ కె వెంకటేశ్వర్లు, జిల్లా పౌరహక్కుల కార్యాచరణ కమిటీ కార్యదర్శి శ్రీ కొల్లిపర వెంకటేశ్వర్లు శ్రీ పెండ్యాల సత్యనారాయణ ఒక మెమొరాండాన్ని జిల్లా కలెక్టరుకు సమర్పించారు

చక్కెర నూతన విధానం నెలాఖరులోగా ప్రకటన

కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ బర్నాలా వివరణ

న్యూఢిల్లి అక్టోబరు 22— చక్కెర విషయంలో నూతన విధానం మాసాంతంలోగా ప్రకటించగలమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్ ఎస్ బర్నాలా నేడిక్కడ తెలిపారు

చక్కెర విధానం ప్రస్తుతం పరిశీలనలో వున్నదని ఆయన అన్నారు

నిర్ణయం ప్రకటనలో వ్యవసాయశాఖామంత్రి వర్గంలో అభిప్రాయభేదాలు కారణమన్న వాదనను మంత్రి నిరాకరించారు అయితే అది క్లిష్టమైన సమస్య అని ఆయన అన్నారు. దానిలో పెక్కు అంశాలున్నాయని ఆయన వివరించారు చెరకు ఉత్పత్తిదారులకు చెల్లించవలసిన ధర అలాంటి వాటిలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు.

వినియోగదారు పరిశ్రమ చెరకు ఉత్పత్తిదారు ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని విధానాన్ని నిర్ణయించవలసి వున్నది.

విజిలెంస్పు మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన శ్రీ ఆర్. ఎం. పాటిల్ మరణించినట్టు బెంగుళూరు వార్త.

గిరిజనాభివృద్ధికి ప్రత్యేక కోటాయింపులు, పథకాలు

—హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ సూచన

న్యూఢిల్లి, అక్టోబర్ 23 — గిరిజనాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరాన్ని హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ నిన్న ఇక్కడి పత్రికా విలేకరులతో పంచిన సూచించారు. ఉద్యోగ కేటాయింపులు కూడా ప్రత్యేకంగా జరిగాలని ఆయన సూచించారు.

పై వరాలకు మాత్రమే లాభాలు చేకూరే విధంగా ఇన్నాళ్ళు ప్రణాళికా వ్యూహం పుడేసి అట్టడుగు వర్గాలవారి పట్ల చూపిన శ్రద్ధ చూపలేదని ఆయన అన్నారు

వెనుకబడిన తరగతుల సంక్షేమ కేంద్ర సమస్యలు సంఘం ఏర్పాటు సమావేశంలో శ్రీ చరణ్‌సింగ్ ప్రసంగించారు

సమావేశానికి హాజరైన వారిలో హోం శాఖ సహాయ మంత్రి శ్రీ ఎన్ కిలాలీ మంత్రులు, ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శివరామన్, హోం శాఖ కార్యదర్శి శ్రీ టి సి ఎ. శ్రీనివాసన్ కేంద్ర మంత్రుల ప్రతినిధులు వున్నారు

జనసభలో గిరిజనులు మిర్చిలి పేద వారని, విద్య గృహ నిర్మాణం తదితర రంగాలలో వారు పెద్దలు కులాలవారి కన్న వెనుకబడి వున్నారని హోం మంత్రి చెప్పారు

గిరిజనుల ప్రస్తుత పరిస్థితికి వారి సమస్యలు విధానం విమర్శకు లోనుకాకుండా వుండేటట్లు చూడాలని శ్రీ చరణ్‌సింగ్ ప్రసంగించారు

గిరిజనాభివృద్ధి కోసం ఎక్కువ నిధులు కేటాయించడంలోపాటు, అవి ఏవర్గాలకు తగ్గకుండా కూడా విరతరిగుండేట్టుగా చేయాలని శ్రీ చరణ్ సింగ్ సూచించారు.

గిరిజనుల సమస్యల పరిశీలనకై శ్రీ దలిక్ లాల్ మండల్ నాయకత్వాన, వ్యవసాయ, ఆరోగ్య విద్య హోంశాఖ ప్రతినిధుల బృందం గిరిజన ప్రాంతాలలో నెల రోజులు పర్యటించాలని శ్రీ చరణ్ సింగ్ సూచించారు.

గిరిజనులు తమకాళ్ళపై తాము నిలబడేటట్టు చూడాలని శ్రీ దలిక్‌లాల్ మండల్ అన్నారు వారికి విద్య గరపడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు

గత ఏడాది గిరిజనాభివృద్ధికి 190 కోట్ల రూపాయలు కేటాయించగా, ఈ ఏడాది 25 కోట్లు కేటాయించారు అలాగే కేంద్రం ప్రత్యేక సహాయం 50 కోట్లు వుంటుంది

దూరదర్శన్ ప

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

దిగువ పేర్కొనబడిన వనులు చేయుటకుగాను సి. డబ్ల్యు. సి. రిజిస్టరైన మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో రిజిస్టరు కాబడిన ప్రవిడ్డి చెందిన వంశాల నుండి దిగువ సంతకందారునిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	వనుల విలువ	టెండరు ఫారం ఖరీదు	టెండరు పారం జమ	టెండరు కాలము
రామకృష్ణాపూర్ శ్రీరాంపూర్ నెం. 1 ఇంక్లయిన్‌వద్ద స్టీల్ గేంట్రీ మరియు ఎకింగ్ ప్లోర్ (పనిలో వనులు) 50 H.P. ఫాన్‌హౌస్, 150 H.P. హాలర్ షెడ్, కంటిన్ ఎక్స్‌పెన్స్ మేగజైన్ 997 కిలోలు (2000 పౌండులు) శక్తి, లాంప్ రూమ్ (3,000 లాంప్స్) మరియు రెస్ట్ షెల్టర్, ఇంక్లైన్ షెడ్స్ మరియు స్మాల్ షిల్టర్ షెడ్ నిర్మాణం.	రు 3,85,000/-	రు 7,700/-	రు 20/-	మార్చి అక్షర తేదీనుండి నెలరోజుల వ్యవధి

1. టెండరు పారములు ది. 14-11-1977 సాయం గం॥ 4-00 ల వరకు అమ్మబడును.
2. టెండర్లు ది. 18-11-1977 సాయం గం॥ 3-00 ల వరకు తీసుకొనబడును.
3. టెండర్లు ది. 18-11-1977 ఉదయం గం॥ 10-00 లకు తెరవబడును.
4. టెండరు పారము ఆయా మొత్తాల షెడ్యూలు మరియు స్పెసిఫికేషన్లతో అడిషనల్ జనరల్ మేనేజరు. డి. ఎస్. సి. కం. లిమిటెడ్. రామగుండం డివిజన్ P. O. లెల్లందల్లి లేక అడిషనల్ జనరల్ మేనేజరు డి. ఎస్. సి. కం. లిమిటెడ్. రామగుండం డివిజన్ P. O. గోదావరిఖని వారి కార్యాలయమువద్ద అమ్మబడును. వీటిని కార్యాలయం పనిచేయు దినములందు ఉ॥ గం॥ 9-00ల నుండి సా॥ గం॥ 4-00 ల వరకు ఆ పనికి ఎదుటగా ఇవ్వబడిన మొత్తం చెల్లించి పొందవచ్చును.
5. టెండరు అడిషనల్ జనరల్ మేనేజర్ లెల్లందల్లి కాలరీస్. లెల్లందల్లి లేక అడిషనల్ జనరల్ మేనేజర్. రామగుండం డివిజన్స్ ఏ. ఓ. గోదావరి ఖని వారి కార్యాలయమునందు నగదు లేక బాంక్ పే ఆర్డర్ రూపం (ఎస్. సి. కం. లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారికి ఎండార్సు చేయబడినవి) రూపంలో డిపాజిట్లు చేయవలెను. ఎర్నెస్టుమనీ రశీదు లేదా బ్యాంక్ పే ఆర్డర్ డిపాజిట్లు రశీదు టెండరు పారంతో జతపరచి పంపాలి. మరియు అట్లు చేసిన వనులు కలిగిన కవరుపై టెండరులేమ, అట్లు చేయని ఎడల టెండరు నిరాకరింపబడును. ఎర్నెస్టుమనీ క్రింద పేర్కొనబడిన వున్న బిల్లులను, డిపాజిట్లను పరిచేయమను అభ్యర్థనలు అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటీలు అంగీకరింపబడవు.
6. టెండరు పంతకందారు ఏ టెండరునైనా పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుట కు టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము రిజర్వు చేసుకొనియున్నారు.
7. కంట్రాక్టర్లు 1970 కాంట్రాక్టు లేబర్ చట్టం (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) మరియు 1971 కాంట్రాక్టు లేబరు సెంట్రల్ రూల్సు (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) నియమించి పైమ్సు పొందవలెను.
8. షరతులతో కూడిన టెండర్లు అంగీకరింపబడవు.

కొత్తగూడెం కాలరీస్
తేదీ 6-10-1977
77 Advt/77-78

ఫర్ జనరల్ మేనేజరు

అధినాయకత్వంలో విభేదాల వల్ల పార్టీ సమైక్యత దెబ్బతినలేదు"

—శ్రీ వి. బి. రాజు వివరణ

హైదరాబాద్, అక్టోబరు 23—"పార్టీ అధినాయకత్వంలోని విభేదాలవల్ల కాంగ్రెస్ మూల వంశానికి చెడ్డ చెరలేదని. అది కలిసి పట్టుగానే వున్న"దని ఎ. ఐ. సి. సి. (ఆంధ్ర) కార్యదర్శి శ్రీ వి. బి. రాజు మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పేర్కొన్నారు.

"నా అవగాహనమేరకు ఇప్పుడు వున్నా యుంటున్న విభేదాలు ఏదైనా మౌలిక సిద్ధాంతాలకి కాని కార్యక్రమానికి సంబంధించినవికావు. అవి కేవలం ఏవో కొన్ని అపోహలవల్ల ఏర్పడినవి మాత్రమే" అని ఆయన అన్నారు.

దరిన పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన సాగించాలని, శ్రీమతి గాంధి రాజకీయ ఉద్దేశ్య పూరితమై అధికారుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం విజ్ఞప్తి చేసినప్పుడు కాంగ్రెసు వర్గపు యావత్తు ఆ విజ్ఞప్తులకు అనుగుణంగా వ్యవహరించిందని ఆయన అన్నారు.

పార్టీ అధ్యక్షుని గద్దెదింపడానికి సంతకాల ఉద్యమం పాటించడమనేది పార్టీరాజకీయ సంప్రదాయం కాదని శ్రీ రాజు అన్నారు. తనాడు కాంగ్రెసు సమైక్యమైన రాజకీయపక్షంగా కొనసాగేలా చూడడం ప్రతి కాంగ్రెసు కార్యకర్త గుర్తుకలిగిన బాధ్యతలనియన అన్నారు. ప్రజలు జనతా పార్టీ వల్ల అసంతృప్తి చెందిన. కాంగ్రెస్ తిరిగి పుంజుకుంటున్న తరుణంలో ఇది మరింత అవసరమని ఆయన అన్నారు.

1969 లో చీలికను గురించి ఒక చిలికరి ప్రస్తావించగా, అప్పటికి, ఇప్పటికి పరిస్థితిలో తేడా వున్నదని ఆయన అన్నారు. ఆనాడు కాంగ్రెసు కార్యకర్తలలో సిద్ధాంతపరమైన విభేదాలు వచ్చాయని. వలితంగా రెండుగా చీలిపోయిందని ఆయన అన్నారు. అలాంటి సైద్ధాంతిక విభేదాలు ఈ నాడు ఏ మాత్రం లేవని శ్రీ రాజు పేర్కొన్నారు.

పార్టీ తిరిగి పుంజుకుంటున్న ఈ తరుణంలో దానిని బలిపెట్టాలని ఎవరూ వాంఛించరాదని ఆయన వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీలో చీలిక నివారణకై యత్నాలు

—మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన

నాగపూర్, అక్టోబరు 22— కాంగ్రెస్ పార్టీలో చీలిక నివారించడానికి శ్రీమతి గాంధి అనుకూల, ప్రతికూల వర్గాల మధ్య సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఢిల్లీలో యత్నాలు జరుగుతున్నాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంత్‌దాదా పాటిల్ నిన్న ఇక్కడ వెల్లడించారు

"పార్టీ జాతీయ స్థాయిలో చీలికవస్తే, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలపై దాని ప్రభావం వుండగలదని" ఆయన అన్నారు.

రిక్విజిషన్‌పై సంతకంగా మహారాష్ట్ర ఎ. ఐ. సి. సి సభ్యులెందరని ప్రశ్నించగా "సంతకం చేయడం, చేయకపోవడంలో తానెవరిని నిరోధించలేదని ఆయన అన్నారు.

తన మంత్రివర్గ సభ్యులలో సీనియర్ మంత్రి అయిన శ్రీ వైశె మోహితె రిక్విజిషన్ యత్నాన్ని నిరసిస్తూ ఒక ప్రకటన చేశారని, ఆయన ఢిల్లీకి వెళ్ళి శ్రీ దేవరాజ్ ఏస్. సంజీవరెడ్డి కలుసుకొన్నారని ఆయన పేర్కొన్నారు.

ఈ విభేదాలు తొలగించడమెలాగనే విషయం కాంగ్రెస్ వాదులందరికీ ఆందోళన కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

సమష్టి నాయకత్వం వాదన కన్నీటి తుడుపు మాత్రమే

—కాంగ్రెసు ఎం. పి. శ్రీ సాతే విమర్శ

నాగపూర్, అక్టోబరు 23— సమష్టి నాయకత్వాన్ని గురించి కాంగ్రెసు నాయకులు మాట్లాడడం కేవలం "కన్నీటి తుడుపు" వంటిదేనని శ్రీమతి ఇందిరా గాంధికి గట్టిమద్దతుదారు అయిన శ్రీ వి. ఎ. సాతే వ్యాఖ్యానించారు కాంగ్రెసు నాయకత్వంలో శ్రీమతి గాంధికి స్థానం లేకపోయివుట్టయితే కాంగ్రెసు కార్యకర్తలలో అధిక సంఖ్యాకులు అలాంటి నాయకత్వాన్ని అంగీకరించబోరని ఆయన అన్నారు.

శ్రీ సాతే విన్నఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, శ్రీమతిగాంధి కాంగ్రెసు పార్టీలో ఏ పదవీ అధిష్ఠించకుండా చూడాలని పార్టీ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానంద రెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా వ్రాయబోతున్నారని ఆయన అన్నారు. శ్రీమతి గాంధిని వ్యతిరేకించే మిగతా నాయకులలో శ్రీ వై. బి. చవాన్, శ్రీ చంద్రజిత్ యాదవ్ కూడా వున్నారని ఆయన అన్నారు.

ఇంతకు ముందు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ పర్యవసాన సమావేశంలో తాము ఇందిరపై ఏ కక్షతీ పార్టీపై ఆధిక్యతను చెలాయించడాన్ని ప్రోత్సహించబోమని ఈ నాయకులు పేర్కొన్నారని, శ్రీమతి గాంధి పార్టీలో ఏదైనా పదవిని చేపడితే అమె తన పదవి కార్యకర్తలు, ప్రజలమద్దతుతో పార్టీలో ఉన్నత స్థానాన్ని పొందగలరని, అది ఈ నాయకులకు ఇష్టంలేదని ఆయన విమర్శించారు.

శ్రీమతి గాంధి పార్టీ అధ్యక్షురాలు కావడానికి అంగీకరించారా? అని అడిగిన ప్రశ్నకు "ఇందుకు అంగీకరించవలసిందిగా మేము ఆమెను ఒత్తిడి చేస్తున్నాము. అయితే కనీసం ఒక్కసారికూడా ఆమె అందుకు సుముఖత చూపలే"దని శ్రీ సాతే సమాధానం చెప్పారు.

ఎ. ఐ. సి. సి రిక్విజిషన్ సమావేశానికి పంతకాల పేకరణ ఉద్యమాన్ని శ్రీమతి గాంధి ఆమోదించారా? అని అడుగగా దానిని ఆమె వ్యతిరేకించలేదు. అందించలేదని ఆయన అన్నారు.

తదనంతర ఏ. ఐ. సి. సి సమావేశానికి ముందు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెసు నాయకుల బృందం శ్రీమతి గాంధిని తమ రాష్ట్రంలో పర్యటించవలసిందిగా కోరినప్పుడు "నా పనిన ఉండే వారికోసమే నేను ప్రచారం చేస్తాను. అంతేకాని, ఎన్నికలలో గెలుపొందడానికి నా సహాయం స్వీకరించి, ఆ తర్వాత నన్ను వెన్నుపోటు పొడిచేవారికోసం నేను ప్రచారం చేయను" అని ఆమె సమాధానం చెప్పారని శ్రీ సాతే పేర్కొన్నారు.

రాష్ట్ర జనతా పార్టీ కార్యదర్శిగా శ్రీ సత్యనారాయణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 23 — అఖిల భారత జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నుంచి వచ్చిన ఉత్తరం ప్రకారంగా రాష్ట్ర జనతాపార్టీ ప్రధాన కార్యదర్శులలో ఒకరిగా శ్రీ ఎస్. సత్యనారాయణను చేర్చుకొన్నట్లు రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడొక ప్రకటనలో తెలియచేశారు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

పబ్లిక్ నోటీసు నెం. 4 మేము అనివార్య కారణములవలన పోటీ నిలిపివేయబడుచున్నది. పోటీదారులు గమనించి మాతో సహకరించ ప్రార్థన.

రాజేశ్వరీ ట్రేడర్సు విజయవాడ-3

కోరు నోటీసు

ప్రకటన

శ్రీ విజయవాడ సబార్డినేటు జడ్జి కోర్టులో
E. P. No. 9/77 on V. D. M. C. O. S. 2184/73
నందవర్తి కృష్ణమూర్తి D. H. R
VS.
1. చందలూరి ఉమామహేశ్వరరావు.
2. చందలూరి శ్రీశైల మల్లికార్జునరావు
J. D. R. S.
పై నెంబరు E. P. నందు 2 J. D. R. కు Salenotice నిమిత్తం ది. 27-10-77 తేదీకి వాయిదా వేయబడినది. ఆరోజు పగలు 11 గంటలకు 2 J. D. R. పై కోర్టువారి యెదుట హాజరై ఆస్తిపత్రాలు తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్పునివెడెదరు

S. V. శేషాచలపతిశర్మ
M.A.LL.B D.H.R. అడ్వకేటు

కోర్టు నోటీసు

పబ్లిపబ్లిదాం పబ్లు కోర్టులో
O.S 14 Of 1977.
పిన్నమనేని సాంబశివరావు — వాది
ఎదిరి
యార్లగడ్డ నాగేశ్వరరావు
చూర్లగడ్డ పార్థసారథి — ప్రతివాదులు
నోటీసు

ఈ దావాలో 1వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం 29-10-1977 తేదీన వాయిదా అయియున్నది 1వ ప్రతివాది ఆ తేదీ ఉదయం గం॥ 11-00 లకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలున్నయెడల తెలుపు కొనవచ్చును. లేనిచో అతడు ఎక్స్‌పార్టీ చేయబడి దావా అతని పరోక్షమున తీర్మానించబడును

ఇట్లు
మద్దినేని వీరరాఘవయ్య.
ఎం ఎ.; బి యల్.
వాదిరపు అడ్వొకేటు

టెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటి
1977-78 సంవత్సరమునకు పబ్లిక్ హెల్త్ టాక్స్ పబ్లిక్ హెల్త్ సిబ్బందికి 1977-78వ సంవత్సరమునకు యూనిఫారము కుట్టుటకు సీలు వేసిన టెండర్లు 4-11-1977వ తేదీన సాయంత్రం 4 గంటలకు, ప్రొద్దుటూరు మునిసిపల్ కమీషనరు గారికి చేరునట్లు కోరడమైనది. అదే రోజు 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

టెండరుతోపాటుధరావత్తు రూ॥50-00లు మునిసిపల్ ఖజానాలో చెల్లించి రసీదు జత పరచవలెను.

టెండరు షెడ్యూలు పారములు ఆఫీసు పనిచేయు వేళలలో రూ 5-00లు చెల్లించి 21-10-77 తేదీవరకు పొందవచ్చును. సుట్టుపని ఆఫీసు ఆవరణలో జరుగవలెను ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో శ్యానిటరీ సూపర్‌వైజరు ద్వారా తెలుసుకొనవచ్చును.

(సం॥) కె. ఆంజనేయులు
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
ప్రొద్దుటూరు
19-10-77

ఏజెంట్లు కావలెను

మా ఎం. వి. వి - 4 కూపెర్ కంపెనీ ఆటోమోటివ్ డీజిల్ ఇంజన్లను కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో అమ్ముట కొరకు ఆటోమోటివ్ డీజిల్ ఇంజన్లలో ఆసక్తి, అనుభవము వున్నవారు ఏజెన్సీ కొరకు తమ పూర్తి వివరములతో;

మెస్సర్స్ జాన్ బ్రదర్స్,
20-A, పెయింట్ జాన్ రోడ్డు,
సికింద్రాబాదు - 500 025 న వెంటనే సంప్రదించండి.

కోర్టు నోటీసు

ఆత్మకూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
O. S. No. 225 Of 1976
సిండికేటు బ్యాంకు, ఉదయగిరి-వాది
VS
ఎం. వి. రమణయ్యగారై రా-ప్రతివాదులు
ఎం. వి. రమణయ్య (శేషయ్య కుమార్తు)
, పారెస్టు గార్డు
పై నెంబరున దావా దాఖలు రాబట్టుకొను నిమిత్తం, వాదిచేసిన దావా సమ్మనులు నిమిత్తం, తేది 25-10-1977 దికి వాయిదా వేయబడినది. వాయిదా రోజు కోర్టులో హాజరు కానంతట నీ మీద యెక్సుపార్టీ డిక్రీ ఇవ్వబడును.

న్యాయవాది పాంచురంగారావు.
వాది వకీలు.

టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు. అనకాపల్లి
ఆర్. ఓ. సి నెం. 3775/77 ఇ 2
తే 18.10.1977

యీ దిగువ నుదహరించిన విద్యుత్ పరికరములు, పీడులలో విద్యుత్ టింగునిమిత్తం సప్లయి చేయుటకుగాను తే 9-11-77 దిని సాయంత్రము 4-00గంటలవరకుసీలువేసిన టెండర్లు శ్రీ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరువారిచే తీసుకొనబడును. అదే దినమున సాయంత్రం 4-30 గంటలకు పదరు టెండరు శ్రీ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తెరువబడును. టెండరుకు 2 1/2 శాతం డిపు మునిసిపల్ ట్రెజరీలో 7-11-77 లోపల సెక్యూరిటీ డిపాజిట్టుగా జమకట్టి, టెండరును పైకాలములో దాఖలు చేయవలయును. పదరు టెండరులను ఆమోదించుటకుగాని లేక నిరాకరించుటకుగాని, కారణము చూపకయే తిరిగి సీలు చుటకుగాని స్పెషల్ ఆఫీసరుగారికి అధికారము కలదు

1. పరికరముయొక్క వివరము: 40 వాట్సు 250 వోల్టేజి స్క్రూ బల్బులు.
కావలసిన నెంబరు: 1000.
2. పరికరముయొక్క వివరము: 2×40 వాట్సు - 4 అడుగుల ట్యూబు లైటు సిటింగు. చోకు, స్టార్టర్సుతో కూడుతయారై రెండు ట్యూబులుగల మొత్తం పెట్టె, 4 మీటర్లుగల ఒక అంగుళం జి ఐ. పైపు వెండెడ్ అయిన హోల్డింగు క్లాంపుతో.
కావలసిన నెంబరు: 50

(సం) వి. యస్. దేవర,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
అనకాపల్లి మునిసిపాలిటి.

టెండరు నోటీసు

పెదకాకాని గ్రామ పంచాయతీ కార్యాలయము
ఆర్. ఓ. నెం. 220/77 తేది 18-10-77

గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామ పంచాయతీ కార్యాలయమునకు అవసరమైన R.C.C. తూములు సప్లయిచేయుటకుగాను సీలువేసిన టెండర్లు ది 31-10-77 ఉదయము 11-00 గం॥లకు ఈ క్రింద పంతకము చేసిన వారిచే తీసుకొనబడి అదేరోజు ఉదయము 11-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. డిపాజిట్టు రు. 100/- లు చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎ. రంగారావు,
కార్యనిర్వహణాధికారి,
గ్రామ పంచాయతీ, పెదకాకాని.

ప్రకటన

యూత్ కో ఆర్డినేటరు కార్యాలయము నెహ్రూ యువక కేంద్రం-ఖమ్మం-507003.

సేవలకి సర్వీస్ వాలంటీర్లు రెండు ఉద్యోగముల ఖాళీలు కలవు. 31-12-77 నాటికి 25 సంవత్సరములలోపు వయస్సు గలిగిన పట్టభద్రులు లేక మొదటి సంవత్సరము పూర్తిచేసిన అన్ని డిగ్రీ కోర్సుల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగము ఒక సంవత్సరము కాలపరిమితిగలది. నెలకు రూ 175/ నెయిపండు చెల్లించబడును. ఆసక్తి గలిగిన యువతీ యువకులు దరఖాస్తులను పై అడ్రసునుండి పొంది తేది 28-10-77 నాటికి పై కార్యాలయములో సాయంత్రము 4-00 గంటలలోగా దాఖలుచేసి తేది 29-10-77వ ఉదయం పది గంటలకు ఖమ్మం కలెక్టరుగారి కార్యాలయములో జరుగు ఇంటర్వ్యూనకు అన్ని యోగ్యతా పత్రములతో హాజరుకాగలరు.

టి. నాథాయణస్వామి,
యూత్ కో ఆర్డినేటరు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ వారి దేశు కలలలో చేయబడు పర్నిచరు సుమారు రూ. 30,000/- లు విలువగలవి సప్లయి చేయుటకుగాను, సీలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఈ క్రింది అడ్రసునకు ది. 5-11-77 మధ్యాహ్నము 2 గంటలోపు చేరునట్లు పంపవలయును. ఇందుకుగాను రూ. 1600-00 లు ప్రభుత్వ ట్రెజరీ నందు "847 - Deposits on local funds S. H (o 2) Library funds" అను హెడ్ నకు జమ కట్టి పదరు చలానా టెండరుతో పంపవలయును.

మరియు రూ. 2000-00 లు విలువగల స్టీలు పర్నిచరు సప్లయిచేయుటకు కూడా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వివరము నిష్టము స్టీలు పుస్తకముల రాక్కులు సప్లయిచేయవలయును. టెండర్లు పైనుదహరించిన తేదీలోగా పంపవలయును. మిగతా వివరములు ఈ ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును. మరియు అదేతేది సాయంత్రము 3-00 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లను విజయవాడలోని జాగూరు మెమోరియల్ గ్రంథాలయములో తెరువబడును.

(సం) డి. వి. చంద్రశేఖరరావు
కార్యదర్శి,
జిల్లా గ్రంథాలయ సంస్థ,
కృష్ణా, మచిలీపట్నం.

వరీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

అమ్మకం నోటీసు

రిజిస్ట్రేషన్ నెం. AAW 3126 మోడల్ ట్రెయిలర్‌తో జతచేయబడిన రిజిస్ట్రేషన్ నెం. AAW 939 గల 1975 మోడల్ ఫోర్డు ట్రాక్టర్
మరియు
రిజిస్ట్రేషన్ నెం. AAW 3127 గల 1977 మోడల్ ట్రెయిలర్‌తో జతచేయబడిన రిజిస్ట్రేషన్ నెం. APW 9606 గల 1974 మోడల్ ఫోర్డు ట్రాక్టరుతో ఏలూరు వద్ద 31-10-'77 తేదీ గం॥ 11-00 లకు బహిరంగంగా అమ్మబడును. ఆసక్తిగల కొనుగోలు దారులు ఏదేని పనిచేయు దినమందు కార్యాలయ వేళలలో వాహనములు తనిఖీ చేసికొని అమ్మకం షరతులు మరియు వివరములు తెలుసుకొనవచ్చును.

లక్ష్మీ ఫైనాన్స్,
పి. ఎ. రోడ్డు, శివరావుపేట, ఏలూరు.
పశ్చిమ గోదావరి జిల్లా, పిన్‌కోడ్ నెం. 534202, ఫోన్ నెం. 395.

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ సంస్థ)

మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, విజయవాడ-9.

టెండరు నోటిఫికేషన్

టెండరు No. 3663/DI/77 Dt. 10—10—77

చెక్కు క్రేట్స్ సప్లయి చేయుట మరియు హోల్‌మిల్క్ పౌడర్ డబ్బాలు మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ విజయవాడలో స్టాక్ చేయుటకు సీలు వేసిన టెండరు క్రింద పంతకందారుచే కోరబడుచున్నవి. చెక్కు క్రేట్స్ సప్లయి చేయవలసినవి సుమారు 40,000.

చెక్కు క్రేట్స్ సమూనాలు టెండరు షెడ్యూళ్ళు జనరల్ మేనేజర్, మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, విజయవాడవారి కార్యాలయములో ఒక్కొక్క దానికి రూ. 10-40 చెల్లించి 31-10-77 వరకు ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

టెండర్లు 1-11-77 సాయంత్రం 3-00 గంటలవరకు స్వీకరింపబడును, అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు తెరవబడును. టెండరు పారములు ఒకరివి మరి ఒకరికి మార్చుటకు వీలుపడదు. టెండరు పారము ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. ప్రతి టెండరులోను E. M. D. రు. 1000/-(ఒక వెయ్యి రూపాయలు), జనరల్ మేనేజర్ మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, విజయవాడ వారి పేర D. D. తీసుకొని జతచేసి టెండరుతో పంపవలెను. అట్లుకాని యెడల టెండరు అంగీకరింపబడవు. టెండర్లు అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు ఈ క్రింది పంతకం దారునికి అధికారము కలదు.

కె. మాధవరావు
జనరల్ మేనేజర్,
మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, విజయవాడ.

దక్షిణ మధ్య రైల్వే

ది. 8-2-1977 న ఒంగోలు రైల్వే స్టేషన్ సమీపంలో నెం. 11 అప్ భీమడోలు గూడ్స్ రైలుతో నెం. 16 అప్ న్యూఢిల్లీ-మద్రాసు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఢీ.

నష్టపరిహారం కోరువిధానము

భారత రైల్వేల చట్టం, 1890 5.82 (ఎ) క్రింద ప్రమాదం వలితంగా మరణం లేదా గాయాలు లేదా మరియు జంతువులు లేదా ప్రయాణీకులలోగల పరకులు నాశనం లేదా దెబ్బతినుటలకు నష్ట పరిహారం కొరకు క్లెయిమ్‌లు ఎక్స్-ఆఫీషియో క్లెయిమ్స్ కమీషనర్ అయినటువంటి గౌరవనీయుడు జిల్లా జడ్జి, ప్రకాశంజిల్లా, ఒంగోలువారికి క్లెయిమ్‌లు ప్రమాదం లేదా తదుపరి మూడు నెలలలోగా రిజిస్టర్డు పోస్టులో లేదా వ్యయంగా లేదా అధికార ప్రతినిధిద్వారా చేసుకొనవచ్చును. దరఖాస్తులో చూపిన వారి మైన కారణంపై క్లయిమ్సు కమీషనరు ప్రమాదం జరిగిన సంవత్సరంలోగా ఎప్పుడైనా అంగీకరించవచ్చును.

ఏవైనా మరణాల సందర్భంలో చనిపోయినవారిపై ఆధారపడినవారు, గాయపడినవారు లేదా మైనర్లు తరపున గార్డియన్ ద్వారా. వ్యయంగా లేదా అధికార ప్రతినిధి ద్వారా క్లయింలు చేసికొనవచ్చును.

రైల్వేల ప్రమాదం (కాంపెన్సేషన్) నిబంధనలు, 1950 నిబంధన 11 లో కోరిన విధంగా దిగువ వివరాలు దరఖాస్తు పొంది ఉండాలి.

1. ఎవరి కొరకు నష్టపరిహారం కోరుచున్నది వారు ప్రమాదంనకు లోనైన రైలులో ప్రయాణికుడా.
2. ప్రమాదంనకు గురియైన వ్యక్తి గాయాల వివరాలు (మరణించినట్లయితే మరణం తేదీ)
3. గాయపడిన లేదా మరణించిన వ్యక్తి వయస్సు.
4. ప్రమాదం వలితంగా నాశనమైన లేదా దెబ్బతిన్న జంతువులు లేదా పోగొట్టుకొనబడిన వస్తువుల వివరాలు.
5. క్లెయిమ్ చేస్తున్న నష్టపరిహారం మొత్తం.

ప్రతి దరఖాస్తుతోపాటు దరఖాస్తులో చూపిన వివరాలు తన పరిజ్ఞానం మరియు నమ్మకం మేరకు సరియైనవనిని తెల్పుతూ దరఖాస్తుదారునిచే పంతకం చేయబడిన సర్టిఫికెట్టు జతచేయబడాలి.

చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్,
సికింద్రాబాదు.

Pub 307/77-78

శ్రీ సర్వారాయ సుగర్సు లిమిటెడ్

చెల్లూరు—533 261

రామచంద్రపురం తాలూకా — తూర్పుగోదావరి జిల్లా (ఆం.ప్ర.)

టెండరు నోటీసు

1977-78 సుగరు కేన్ క్రషింగు సీజనులో తూర్పు గోదావరి జిల్లాలోని శ్రీ సర్వారాయ సుగర్సు లిమిటెడ్, చెల్లూరు ఫ్యాక్టరీ జోనులోని, ఈ క్రింది ప్రదేశముల నుండి చెరకు లారీలలోనికి లోడ్ చేసుకొని చెల్లూరు ఫ్యాక్టరీ కేసుయార్డుకు చేర్చి క్రక్కులలో దించుటకు, లారీల ద్వారా చెరకు రవాణా చేయుటకు, లారీ యజమానుల నుండి లేదా వారిచే గుర్తింపబడిన ఏజంట్లు నుండి, రవాణా కంట్రాక్టర్లుగా సీలు వేసిన టెండర్లను 14-11-1977 సా॥ 3-00 గంటల వరకు స్వీకరింపబడును. ప్రతి టెండరుతోను వాహనము యొక్క (లారీ) "సి" సర్టిఫికేటును మరియు, 2000 లకు బ్యాంకు ఆఫ్ బరోడా, చెల్లూరు పేర్న డ్రా చేసిన బ్యాంకు డ్రాఫ్టును టెండరు డిపాజిటు జతపర్చి పంపవలెను.

క్రమ సంఖ్య	పని	సప్లయి చేయవలసిన చెరకు మొత్తం	టెండరు ఫారం ఖరీదు	డిపాజిట్
1.	కొత్తపేట తాలూకా, రావులపాడు కాటా నుండి సుమారు 80,000 మె. టన్ చెరకు రవాణా	30	250	10
2.	రాజమండ్రి తాలూకా, రాజానగరం కాటా నుండి సుమారు 6000 మె. టన్ చెరకు రవాణా (మొదలు పెట్టబడిన తేదీ తదుపరి నిర్ణయింపబడును)	37	100	5

టెండరు నిబంధనలు గల షెడ్యూలును రు. 5/- లు చెల్లించి ఈ ఆఫీసు నుండి పొందవలెను. ఈ డబ్బు రు. 5/- లను వగదుగా చెల్లూరు ఫ్యాక్టరీ ఆఫీసులో 14-11-1977 సా॥ 2 గంటలలోపు చెల్లించవలెను. అటుతర్వాత టెండరు షెడ్యూలు విక్రయింపబడదు. టెండర్లు ఏ ఐటెమునకు గాని, రెండిటికిగాను వేస్తు తెలుపవచ్చును.

టెండరు అంగీకరింపబడినదీ లేనిదీ ది. 15-11-1977వ తేది సాయంత్రము 4 గంటలకు ఫ్యాక్టరీ ఆఫీసులో తెలియచేయబడును.

ప్లాంటు మేనేజరు
శ్రీ సర్వారాయ సుగర్సు లిమిటెడ్,
ఫోన్: 45 చెల్లూరు - 533 261
రామచంద్రపురం తాలూకా

తేది: 20-10-1977

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము—మేజర్ ప్రాజెక్టులు డిపార్టుమెంటు

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్: నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, దర్శి (523 247) ప్రకాశం జిల్లా

టెండరు నోటీసు నెం. 9/77—78

Dis No. 1709 M dt. 12-10-1977

టెండరు షెడ్యూళ్ళకు విన్నంగా వున్న టెండర్లు పూర్తిగా తిరస్కరింపబడునని గమనింపవలెను.

దిగువ తెలియపర్చబడిన వనులు లంప్‌సం కంట్రాక్టు పద్ధతిపై చేయుటకుగాను సీలువేసిన టెండర్లు రిజిష్టు సివిల్ కంట్రాక్టర్లు/ప్రవిడ్డి చెందిన సంస్థలు మరియు సూపరింటెండింగు ఇంజనీరు ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్, దర్శి. ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ వారిచే ఆమోదం పొందిన కంట్రాక్టర్ల నుంచి 21-11-1977 తేదీ గం. 15-00ల వరకు సూపరింటెండింగు ఇంజనీర్ ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్, దర్శి, ప్రకాశంజిల్లా ఎ.పి. వారిచే తీసుకోబడి తిరిగి అదేరోజు గం 15-30లకు తెరువబడును

| క్ర నెం | పనియొక్క పేరు | ఎర్నెస్టుమనీ డిపాజిట్ | పేమెంటు ఆఫ్ అకౌంట్స్ ఆఫీసరు | టెండరు షెడ్యూలు ఖరీదు | కాంట్రాక

ఎ ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్
కార్పొరేషన్ లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ)
టెండరు నోటీసు నెం. 18/డిఇ/77-78

1 దిగువ పేర్కొనబడిన విధంగా కేబిల్స్ సరఫరా కొరకు సీలుచేయబడిన టెండర్లు ఎ పి డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాదు తరఫున కోరబడుచు న్నవి. కార్పొరేషన్ కార్యాలయంలో టెండర్లు తేది 31-10-77 సాయం 3-00 ల వరకు తీసుకొనబడును.

క్ర.నెం.	వివరణ	మొత్తం
1.	Supply of 3 X 120 sq. mm. size, mass impregnated paper insulated, lead sheathed, double steel tape armoured compounded and served overall. The cable is suitable for ii K V earthed system, manufactured according to ISI 1021/1973 sector shaped, standard aluminium conductors.	150 Mtrs
2	టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన ఆఖరు తేదీ మరియు సమయం	31-10-77 సాయం గం 3-00 ల వరకు
3.	టెండర్లు అదే రోజున తెరువబడు సమయం.	సాయం గం 3-30 లకు

4. దరఖాస్తుతో రు. 50/- చొప్పున ఎ. పి డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాదు పేరిటగల కెనరాబ్యాంకు, లాలాపేట హైదరాబాదు వద్ద చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్టు కోరబడినది. టెండర్లు కోరబడిన వెంటనే ధరావత్తులేని టెండర్లు తిరస్కరింపబడును, ఏదేని మినహాయింపులున్నయెడల అది టెండరు కవరుపై వ్రాయాలి.
5 సీల్ చేయబడిన కవరు చీఫ్ డైరీ ఇంజనీరు, ఎ పి. డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, లాలాపేట హైదరాబాదు-500 780 చిరునామాకు పంపుతూ కవరుపై "టెండర్స్ వర్ ది సప్లయి ఆఫ్ కేబిల్స్ డ్యూ ఆన్ 31-10-77 అని స్పష్టంగా వ్రాయబడాలి సీలు చేయబడిన కవరుపై టెండరుదారుని పేరు వ్రాయాలి.
6. ఆలస్యం అయిన తేదీనుండి పది దినములలోగా కేబుల్స్ సరఫరా చేయాలి
7. దీనిద్వారా తగినన్ని టెండర్లు చేరకపోవుటకు కార్పొరేషన్ బాధ్యత వహించదు

చీఫ్ డైరీ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

విద్యార్థులు మరియు సర్వేయర్ల విరుదల శాస్త్రాన్ని నివారించుటకు బోర్డు ఒక ఎత్తిని రూపొందించి బోర్డు యొక్క మెమో నెం Wo/RE/BD/11/1150/77-1 తే. 6-6-1977 క్రింద పేర్లు ఆహ్వానించాలని సమాచారం పంపించబడినది.

బోర్డు మార్గదర్శక సూత్రాలు :—

i) దరఖాస్తులు తీసుకొనబడిన మూడు దినములలోగా రిజిస్టరు చేయబడును మరియు ఆ సమాచారం పెడ్ ఆఫీసర్‌కే ఇవ్వబడుతుంది.

ii) సరఫరా విరుదల కొరకు అభ్యర్థన పాధ్యవసుట లేదా ఇతర విధమైనది వాడకందారునకు రెండు వారాలలోగా తెలియజేయబడును

iii) సాధ్యపడే ఎడంలో వాడకందారునకు ఎస్ డి మరియు చెల్లించబడిన ఎర్త్ కనెక్షన్ చార్జీ వివరాలు తెలియజేయబడును మామూలు సరఫరా రెండు నెలలు కాకుండా ఎక్స్‌టెన్షన్ లైన్లు కలుపకుండా వున్నచోట్ల మరియు సాధ్యం అగుచోట్ల దరఖాస్తు తేదీనుండి 3 నుండి 4 వారాలలోపు సరఫరా విరుదలచేయుట బోర్డు ప్రయత్నమై వున్నది

సెక్రటరీ,
ఎ. పి. ఎస్. ఇ బోర్డు.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
4-11-77 నుండి అవతరణలు

- సంసారమాయలో మునలి మొగుడు పడుచు పెళ్ళాల సరసాలు ప్రారంభం!
- రూప్సు పతకంపై పిడేలు రాగాలు
- నోబెల్ సాహిత్య బహుమతి పొందిన స్పానిష్ కవి గురించి శ్రీ ఇస్మాయిల్ ప్రత్యేక వ్యాసం.
- నాటకరంగంలో పి యు.ఆర్.పై విడియాల వ్యాసం.
- విరిబోణిబోణి, పాపల సిద్ధాంతం, ఒక దెయ్యం పుట్టారు—ముద్దులైన మూడు, విశాల నాహితి కథలు
- అమెరికాలో తెలుగు గ్రంథాలయం, చిట్టుకులు, కొత్త కలాలతో జీవన సంగీతం అనుపమించని హుక్కులు కవితలు.
- యువజ్యోతిలో కళ్యాణమండపం ప్రారంభం
- శ్రీ విరియల లక్ష్మీపతిరావు 'ఆనుబయట అడుగోయం' — శ్రీ కవంతరావు వెంకటరావు 'తరిగేలా ఈ కథలు'.
- నవలా ప్రియులకిలో ప్రేమల నాటక రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ నవల 'చెంగల్వ పూదండ'.

ఇంటింటికి ఆనంద జ్యోతి
ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక



సమాచార శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు మొన్న నెల్లూరు జిల్లా కోట గ్రామంలో పంచాయతి మార్కెట్‌కు శంకుస్థాపన చేసినప్పటి చిత్రం

నెల్లూరు జిల్లాలోని దెయిడి గ్రామంలో మొన్న జరిగిన పీఠి విద్యుద్దీపాల ప్రారంభోత్సవ సభలో మొన్న సమాచార మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు ప్రసంగిస్తున్న దృశ్యం

పల్లెలు-బస్తీలు

విద్యుద్ఘాతంవల్ల ఒకని మృతి

నెల్లూరు అక్టోబర్ 23— పట్టణంలోని దర్గామిట్ట ప్రాంతానికి చెందిన షేక్‌బాబు (29) అనే వ్యక్తి విద్యుద్ఘాతంవల్ల మృతిచెందాడు. హోటలులో కాఫీ త్రాగి, వెలుపలికివచ్చి కిరెండు స్తంభాన్ని అంటుకున్నందువల్ల ఈ ప్రమాదం సంభవించింది స్తంభం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆ వ్యక్తి మృతి చెందాడు.

గంగపుత్ర సంఘం

వేములవాడ, అక్టోబరు 23— ఇటీవల కరీంనగర్ జిల్లా పిరిపిల్ల తాలూకా గంగపుత్ర సంఘం ఎన్నికల జరిగాయి సర్వశ్రీ పెద్దపెల్లి గంగారాము, ఎస్. రాజలింగం, దేశబోయి బాలయ్య తిరిగిరుదులు ఈ సందర్భంగా ప్రసంగించారు ఈ కింది కమిటీని ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ వంగల రాజయ్య, ఉపాధ్యక్షులు. శ్రీ పంద్రి గాలయ్య, శ్రీ పిహెచ్. బాలయ్య. ప్రధాన కార్యదర్శి: శ్రీ పి పాపయ్య. సహాయ కార్యదర్శులు. శ్రీ జి లక్ష్మణ్, శ్రీ అందవు బాలయ్య, కోశాధికారి: శ్రీ ఎం. వెంకటయ్య.

జన్మదినోత్సవం

కావలి అక్టోబరు 21—ఇటీవల నెల్లూరు జిల్లా కావలి థియేటర్ లో ఆవరణంలో జరిగిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జన్మదినోత్సవ సభకు శ్రీ బెజవాడ పాపిరెడ్డి అధ్యక్షత వహించారు సభలో అఖిలభారత జనతా మహిళా విభాగం కన్వీనరు, ఎం ఎ శ్రీమతి మృణాలిగోరే, శ్రీమతి ప్రమీల, దండావతి పాల్గొన్నారు. ఎం ఎల్ ఎ శ్రీ ఎం మాధవరావు వందన సమర్పణ చేశారు.

హోటళ్ళ యజమానుల సంఘం

మిర్యాలగూడ, అక్టోబరు 23 — నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ హోటళ్ళ యజమానులు ఇటీవల శ్రీ గరికిపాటి శ్రీరాములు అధ్యక్షతన సమావేశమై తమ సంఘానికి అధ్యక్షునిగా శ్రీ జాస్తి సుబ్బారావును, ఉపాధ్యక్షులుగా శ్రీ గోపారపు సోమయ్యను, కార్యదర్శిగా శ్రీ కానూరు లక్ష్మణరావును, కోశాధికారిగా శ్రీ గోగినేని శేషయ్యను, మరి ఎదుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు

గృహ నిర్మాణ సంస్థ

విజయపురి, అక్టోబరు 2 — స్థానిక నాగార్జున నాగర్ కాపరేటివ్ సెంట్రల్ స్టోర్సు సంఘమిత్ర ఉద్యోగులు ఇటీవల సహకార గృహ నిర్మాణ సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు అధ్యక్షులుగా శ్రీ ఎం రాజశేఖరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్ వి రత్నసింహాను, కార్యదర్శిగా శ్రీ ఎస్ ఆర్. శ్రీనివాసన్‌ను, కోశాధికారిగా శ్రీ ఎం. శంకరయ్యను మరి ముగ్గురు సభ్యులను ఎన్నుకొన్నారు.

నెల్లూరు జిల్లాలో

24 సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు 40లక్షల రూపాయలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, అక్టోబరు 23 — నెల్లూరు జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యాన 24 హాస్టళ్ళను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షల 62 వేల 200 రూపాయలను మంజూరు చేసింది ఇందులో 15 హాస్టళ్ళకు సంబంధించిన కట్టడపనులు చురుకుగా సాగుతున్నాయి

జిల్లాలో వెనుకబడిన తరగతుల హాస్టళ్ళు ఏరింటి నిర్మాణం కొరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టర్ 5 లక్షల 85వేలు మంజూరు చేశారు

పేదలకు భూమి సంపిణీ

భూమిలేని పేదలకు భూములను ఎంచే కార్యక్రమం కింద నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 55 వేల 480 ఎకరాల 8 సెంట్లు భూమిని పంచిపెట్టారు

భూసంస్కరణల ఫలితంగా జిల్లాలో 12 వేల 4 ఎకరాల మాగాణి, 10 వేల 220ఎకరాల మెట్టభూమి మిగులుతేలింది. ఇందులో ఇప్పటివరకు 1720 ఎకరాల మాగాణి భూమిని, 4 వేల 291 ఎకరాల మెట్టను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని జిల్లాలోని హరిజనులకు, వెనుకబడిన తరగతులకు గిరిజనులకు బలహీనవర్గాలకు చెందిన పేదలకు పంచింది. కోర్టులు స్టే ఆర్డరు ఇచ్చినందువల్ల మిగతా భూమిని స్వాధీనపరచుకోవడం వీలుపడలేదు.

మొక్కలు నాటే కార్యక్రమం

వాతావరణంలో కలుషితం వల్ల తలెత్తున్న దుష్పరిణామాలను నివారించడానికి, వాతావరణంలో చెమ్మను పెంచడానికి చెట్లు ఎంతో తోడ్పడతాయి. చెట్లునాటే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు. పేద. చింత, గుల్‌మొహర్ మొదలైన మొక్కలు 97 వేలు నాటుతారు ఇవి కాక ఇతర రకాలకు చెందిన 3 లక్షల 60 వేల విత్తనాలు పోసి పెంచిన వారు సంపిణీకి సిద్ధంగా వున్నది. ఈ ఋతువులో ఏ ఏ ప్రాంతానికి, సంస్థలకు ఎన్నెన్ని మొక్కలు పంపాల్సింది జిల్లా కమిటీ నిర్ణయిస్తుంది నాటిన మొక్కలలో ఎక్కువగా బ్రతికిన మొక్కలున్న ప్రాంతానికి ఒక బహుమతి కూడ ఇవ్వాలని కమిటీ ఆలోచిస్తున్నది

కావలిలో సైన్సు ప్రదర్శన

ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు కావలి జిల్లా పరిషత్ హైస్కూలులో జిల్లా సైన్సు ప్రదర్శనను ఏర్పాటుచేస్తారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ప్రదర్శనను చూడ వీలవుతుంది రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖవారు ప్రతిరోజు ఏరిం ప్రదర్శనను ఏర్పాటు చేస్తారు

"కూచిపూడి నాట్యకళను అభివృద్ధిచేయాలి"

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23—మన రాష్ట్రంలో పుట్టిపెరిగిన కూచిపూడి నాట్యాన్ని ఇంకా సమర్థవంతంచేయడానికి, దాని ప్రచారంచేయడానికి మన నాట్యాచార్యులు కృషిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

రవీంద్ర భారతిలో కుమారి పద్మ కుమారి శారద "రంగప్రవేశం" నటిర్యంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఈ విషయం మొన్న చెప్పారు.

మాజీ శాసనసభ్యుడు, కీర్తిశేషుడు శ్రీ రాజశేఖరరెడ్డి నాట్యకళపట్ల గల అభిరుచితో తన మనమరాండ్రకు ఈ కళ నేర్పించారని, పద్మ, శారదలు ప్రదర్శన ఇచ్చే స్థాయికి వచ్చేవరకు ఆయన జీవించక పోవడం దురదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు.

సమావేశంలో ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కూడా ప్రసంగించారు

ఈ సందర్భంగా కుమారి పద్మ, కుమారి శారద శ్రీమతి సుమతీకౌశల్‌ను నూతన వస్త్రాలతో సన్మానించారు

ఎ.ఐ.సి.సి. రిక్విజిషన్ సమావేశంప్రతిపాదన

రాజ్యసభలో కాంగ్రెసు పార్టీ చీఫ్ విప్ విమర్శ

గౌహతి, అక్టోబర్ 21— కాంగ్రెసు అధ్యక్షపదవి నుంచి శ్రీ బ్రహ్మానందరెడ్డిని తొలగించడానికి ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన "అనవసరమైనదని, కాంగ్రెసు వియమావళికి విరుద్ధమని" రాజ్యసభలో కాంగ్రెసు పార్టీ చీఫ్ శ్రీ బిసిన్‌పాల్‌దాస్ ఉద్ఘాటించారు.

కొద్ది రోజుల సర్వజనపక్ష ఇక్కడకు వల్సి ఢిల్లీ తిరిగి వెడుతున్న సందర్భంలో ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ, కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించాలని తాను కోరుకొనడంలేదని శ్రీమతి ఇందిరాగాంధి వ్యక్తంగా ప్రకటించిన తరుణంలో ఈ ప్రతిపాదన ఏదో కుట్రగా కానవస్తున్నదని ఆయన విమర్శించారు.

అసలు సమస్యే లేని అంశంపై కాంగ్రెసు పార్టీని చీల్చడానికి కొంతమంది యత్నిస్తున్నారని. ఈవారు తన ముందుగల సవాలును ఎదుర్కొనడానికి పార్టీలు సమైక్యత సంఘీభావం అవసరమని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసువాదుల ముందు ఈ నాడు వున్న ప్రధాన సమస్య ఏ రాయకునికి బలవరచాలన్నది కాదని శ్రీ దాస్ చెప్పారు

పార్టీ పునరుజ్జీవనానికి, అంతర్గత ప్రజాస్వామ్యం నెలకొల్పడానికి కృషిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

గుంటూరులోఅంతర్‌జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 23 — ఇక్కడి జరుగుతున్న అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ పోటీలలో కరీంనగర్, గుంటూరు కర్నూలు, విశాఖపట్నం జిల్లాల జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి.

బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీలలో, క్లాసర్ పోటీలో కరీంనగర్, గుంటూరు, కర్నూలు జిల్లాలు ప్రథమ స్థానంలో వుండగా, విశాఖపట్నం జట్లకు కృష్ణా జట్లతో జరిగిన ఒక పోటీ "డ్రా" కావడంతో ఒక పాయింటు లభించింది

"సైనిక పాలన కొనసాగితే పాకిస్తాన్ విచ్ఛిత్తి తప్పదు'

—సుప్రీంకోర్టులో భుట్టో హెచ్చరిక

రావల్పిండి, అక్టోబరు 23— పాకిస్తాన్‌లో సైనిక పాలన కొనసాగితే అది దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుందని మాజీ ప్రధాని జుల్ఫీ ఎ. భుట్టో నిన్న ఇక్కడ సుప్రీం కోర్టులో మాటాడుతూ హెచ్చరించారు.

సైన్యం చీలిపోక తప్పదని. ప్రజా ప్రతినిధుల ప్రభుత్వం లేనందువల్ల ఎరగాణాలలో స్వతంత్ర పతిపత్తి కోసం ఆందోళన చేస్తున్న ఉద్యమాలు బలపడతాయని ఆయన చెప్పారు.

తన అరెస్టు తర్వాత భుట్టో మొదటి సారి బహిరంగంగా కన్పిస్తూ తనను బహిష్కరం చేయడానికే జనరల్ జియా ఉల్ హక్ నాయకత్వంగల సైనిక ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దుచేసిందని ఆరోపించాడు

"ఒక వ్యక్తిని శిక్షించడం కోసం దేశాన్ని బలిచేసి ఎందుకు శిక్షించాలి. ప్రజల హక్కుల పరిరక్షణకు నేను ప్రాణత్యాగం చేయడానికి సిద్ధంగా వున్నాను" అని ఆయన అన్నాడు

గత జూలై ఐదవ తేదీన అధికారాన్ని చేపట్టిన జనరల్ జియా ఉల్‌హక్, తాను వాగ్దానంచేసినట్లుగా అక్టోబరు ఆఖరువాటికి ఎన్నికలు నిర్వహించలేకపోతున్నట్టు ఈ నెలలో ప్రకటించాడు

ప్రజాస్వామ్యానికి పొంచిఉన్నదానికి సైనిక పాలకులు చేసే వాదనలు చెల్లుబాటు కావని భుట్టో తన 126 పేజీల ప్రకటనలో పేర్కొన్నాడు

అధికారాన్ని సైనిక పాలకులు చేపట్టడాన్ని ఎక్కువ న్యాయవాదులు సమర్థించారు సైనిక తిరుగుబాటు తర్వాత ప్రజలలో వ్యతిరేకత కన్పించనందువల్ల ప్రజల మద్దతు ఎంతకు వుందని సైనికాధికారులు భావిస్తున్నారని న్యాయవాదులు తెలిపారు

రాజ్యాంగం లేకుండా పాకిస్తాన్ మనగల్గుతుందా అన్న సందేహాన్ని భుట్టో వెల్లడించారు ఆయన కోర్టులో మొత్తం రెండు సార్లు గంటలసేపు వున్నారు 1973 లో రాజ్యాంగాన్ని అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించాయని ఆయన చెప్పారు

కోర్టు భవనం వెలువల భుట్టో విడుదల కోరుతూ ఎలుగెత్తు మహిళలు ప్రదర్శన జరిపారు.

సైనిక విచారణల ప్రకారం భుట్టో అరెస్టు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు చెబితే భుట్టోపై విచారణకు జనరల్ జియా ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

అవినీతి, అధికార దుర్వినియోగం, హత్యారోపణలపై భుట్టోను విచారిస్తున్నారు.

ముసావత్ పత్రికపై నిషేధం

కరాచీ, అక్టోబరు 23 — భుట్టోకు చెందిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి అనుకూలమైన ఉర్దూ దినపత్రిక "ముసావత్" ప్రచురణను సైనిక ప్రభుత్వం నిషేధించినట్లు ఆ పత్రిక సంపాదకుడు ఇబ్రహీం జలీస్ నిన్న రాత్రి చెప్పారు

ఈ పత్రికను ప్రచురిస్తున్న పీపుల్స్ పబ్లికేషన్ ట్రస్టును ప్రభుత్వ ఇటీవల స్వాధీనం చేసుకుంది స్వాధీనాన్ని సవాలు చేస్తూ భుట్టో కోర్టులో రిట్ వేశాడు

పీపుల్స్‌పార్టీ నాయకులఅరెస్టు

సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపినందుకు మొన్నరాత్రి ముగ్గురు పీపుల్స్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు

15మంది విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సస్పెన్షన్

అయిదులక్షల ధనం దుర్వినియోగం ఆరోపణపై

ముషీరాబాద్, అక్టోబరు 23 — అయిదులక్షల రూపాయల మేరకు దుర్వినియోగం జరిగిన్న ఆరోపణపై క్యాష్లీలో హైదరాబాదు డివిజన్‌లో పనిచేసే 15 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు ముషీరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వి రేహమాన్ తెలియజేశారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఆడిటర్ నిర్వహించిన ప్రత్యేక ఆడిట్ పరిశీలనా ఆ కుంభకోణం బయటపడినట్టు శ్రీ రేహమాన్ తెలియజేశారు.

10వేలరూపాయలు దుర్వినియోగం చేసి పట్టు పెరిగిన్నాక మరొక ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

మరణము

పూజ్యులు మా తల్లిగారు

కోరా తిరనమ్మగారు ది 17-10-77వ తేది సోమవారము ఉదయం 9-45 గంటకు పరమపదించినారు అని తెలియపరచుటకు చింతిలచుచున్నాము పెద్ద కర్మ 31-10-77 వ తేదిన బందరులో జరుపబడును. ఇట

కుమార్లు: 1. డాక్టరు కోరా వెంకట సుబ్బారావు. 2 కోరా వెంకటపాండురంగనాయకులు. కొడుకులు: 1. కోరాంగమణి

2. కోరా తాయారమ్మ అనే పినతల్లి అల్లుడు: అ కాల కృష్ణమూర్తి

కూతురు: అంగాల సుబ్బరావమ్మ, మరియు మనుమలు మనుమరాళ్ళు

బందరు
22-10-77

కృష్ణానదిపై వాడపల్లివద్ద బిడ్డి నిర్మాణంలో జాప్యం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మిర్యాలగూడ, అక్టోబరు 23 — గుంటూరు - మిర్యాలగూడ పట్టణాలను సంధించేందుకు వీలుగా వాడపల్లి వద్ద కృష్ణానదిమీద బ్రిడ్డిని నిర్మించే పనులను మరి రెండు నెలలో ప్రారంభిస్తామని రాష్ట్ర మంత్రి శ్రీ చవమోలు వెంకటరావు గత జూన్‌లో ప్రకటించారని, నేటికీ ప్రభుత్వం ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టక పోవడంపట్ల నల్గొండ జిల్లా మిర్యాలగూడ తాలూకా మిల్లర్ల సంఘం ఇటీవల ఆందోళనను వ్యక్తం చేసింది

వాడపల్లివద్ద కృష్ణానదిమీద వంతెనను నిర్మించవలెనని గత పదిహేను సంవత్సరాలుగా మిర్యాలగూడ ప్రజలు కోరుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే వాణిజ్య కేంద్రాలయిన గుంటూరు-మిర్యాలగూడ పట్టణాలకు సరాసరి సంబంధాలు ఏర్పడి వాణిజ్య రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధిస్తాయి.

అటు ఆంధ్ర ఇటు తెలంగాణ ప్రాంతాలకు ఎంతో లాభసాటి అయిన ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టవలెనని తాలూకా మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీ గందం విశ్వనాథం విజ్ఞప్తి చేశారు

రాష్ట్రస్థాయి మద్యనిషేధ మహిళా మహాసభలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23—అంచెలవారీగా సంపూర్ణ మద్యనిషేధానికై ఒక సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించడానికిగాను ఈ నెల 29,30 తేదీలలో విజయవాడలో రెండవ రాష్ట్రస్థాయి మద్యనిషేధ మహిళా సభ జరుగుతుంది

కార్యదర్శి వై. దమయంతి నేడొక ప్రకటనలో ఈ విషయం తెలియజేస్తూ, మహాసభలో పాల్గొనే మహిళా ప్రతినిధులకు ఐదు ఛార్జీలలో 50 శాతం మినహాయింపు ఇస్తూ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ ఉత్తర్వులను జారీచేసిందని ఆమె తెలిపారు.

పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌లో గ్రంథాలయం

హైదరాబాద్, అక్టోబర్ 23— ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌కు చెందిన పరిశ్రమ భవనంలో పి ఎస్ వెంకటరావు స్మారక గ్రంథాలయానికి భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు అధ్యక్షులు శ్రీ పి రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షతవహించారు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శంకర గురుస్వామి, శ్రీ డి, మల్లికార్జునరావులు ప్రసంగించారు.

రాష్ట్ర ఎరుకుల యువజన సంఘం నూతన కార్యవర్గం

హైదరాబాద్, అక్టోబరు 23— రాష్ట్ర ఎరుకుల యువజన సంఘానికి ఈ కింది నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు, శ్రీ జి తిరుపతిరెడ్డి ఉపాధ్యక్షులు: శ్రీ కె యాదయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ. ఎ అంజయ్య ఉపకార్యదర్శి: శ్రీ కె శ్రీరాములు. కోశాధికారి: శ్రీ ఎం కె యాదయ్య.

ఆమెను
మీరు యీ ప్రపంచలోనికి
తీసుకుని వచ్చారు. ఆమె భవిష్యత్తుకై
ఆలోచించండి

ప్రయాస లేకుండానే ధన వంతులు కండి
నేడే మా గ్రూపులో తిరుపతి చేరండి

తిరుపతి గ్రూపులో డబ్బు దాచుకొన్న మీరు హరామ్దాగా లవాదికారులు కాగలరు...

డబ్బు శక్తివంతమైనది మీకు,మీ పిల్లలకు జీవితంలో మంచిని సమకూరుస్తుంది. మా తిరుపతి గ్రూపులో మీరు దాచుకున్న సొమ్ముతో మీ రెన్నడూ ఊహించనంత డబ్బు గెల్చుటకు మహత్తర అవకాశం!

ఇతర వివరాలకు మీ సమీప బ్రాంచినిగాని లేదా ఏజంటునుగాని సంప్రదించండి లేదా

గుజరాత్ సేవింగ్స్‌వారి ప్రాంతీయ కార్యాలయం
బందరు, లిస్టెంటు రోడు, కోటవారి బిల్డింగ్
విజయవాడ-3 టెలిఫోన్ 72152
కాపి. న్యూ తాజ్‌మహలు హోటలు ఎదురుగా, బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాదు-500 001, టెలిఫోన్ 53706

H.O. 518, నేతాజీ రోడ్, బొంబాయి-400 002
టెలి. నం: 0005310533
భారతదేశమంతా బ్రాంచీలు కలవు

నేడు రు. 23/- (అంతకన్న తక్కువ) ఆదాచేయండి రేపు దీన్ని మొత్తం కూడా మీకు వాపసు ఇవ్వబడుతుంది.

స్కీము పని చేయువిధానం
మీరు చేయవలసినదల్లా మొదటి నెలలో రు. 23/-లు, తరువాత 20 నెలలు నెలకు రు. 20/- చొప్పున, మరియు 22 వ నెలలో రు. 10 చెల్లించవలెను.

స్కీము చివరలో మీ సేవింగ్స్ మొత్తం మీరు తిరిగి పొందగలరు. మా బ్యాంకర్లు మీ సొమ్ము వాపసునకు గ్యారంటీ వుంటారు

ప్రతినెలా ఒక్కరా చొప్పున మొత్తం 75 డ్రాలు వుంటాయి మీరు ఏ బహుమతి గెలవనియెడల రు. 200 ప్రత్యేక బోనసుతో మీ పొదుపు మొత్తం మీరు తిరిగి పొందగలరు.

మీరు ఎన్ని బహుమతులైన గెలవండి పరిమితులు లేవు! మీరు రు. 500 -లు లేక అంతకు మించిన బహుమతి గెల్చిన యెడల మీరు గెల్చుకున్న బహుమతికాక మీ పొదుపు మొత్త మునకు మూడు రెట్లు సొమ్ముకలిపి పొందె రు. తరువాత జరిగే డ్రాలలో కూడా మీ నంబరు కలప బడును.

To The Manager
Gujarat Savings Bombay.
CUT AND SEND THIS COUPON TODAY
నేను రూ. 23/-లు మొదటి నెలకు రూ. 403/-లు (ప్రత్యేక బోనసు సొమ్ము రూ. 30/-లు మినిగ్రి) పంపిస్తున్నాను.
దయచేసి నా లక్కీ నంబరు, పాస్ బుక్ మరియు నా ఉచిత బహుమతి 16 లలో "చెకనంపి" పంపించండి.
పేరు
చిరునామా

జనతా పార్టీ నాయకునిచే 'బార్'కు ప్రారంభోత్సవం

మహిళా పరిషత్తు దిగ్భ్రాంతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23 — ఆంధ్రప్రదేశ్ జనతా పార్టీ కోశాధికారి శ్రీ బాబూరెడ్డి హైదరాబాదులో పోష్ హోటలిలో బారును ప్రారంభోత్సవం చేశారని దినపత్రికలలో ఎడిసి వార్తలమూచి దిగ్భ్రాంతి పొందామని ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ మహిళా పరిషత్తు ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

జనతా ప్రభుత్వం మద్యపానాన్ని నిషేధిస్తామని అమలుపరచాలని కృషి పరీక్షయంలో వుండగా అదే పార్టీ కార్యకర్త సభ్యులు బారును, గ్రాండి హోటలును ప్రారంభించడంవల్ల వారు వ్యతిరిక్తతమ చెల్లడింపాడు.

ఉచితము ! ఉచితము !

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగుతో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పంపుదుము.

LALIT AYURVEDIC PHARMACY (AP)
P.o. Katrisarai (GAYA)

కళాశాలఅధ్యాపకుల సర్వీసుల క్రమబద్ధం

శ్రీ డి. వి. జయప్రసాద్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 23—రాష్ట్రంలో డిగ్రీకళాశాలలలో పనిచేసే లెక్చరర్స్, అసిస్టెంట్ లెక్చరర్స్, ట్యూటర్స్ డిమాన్స్ట్రేటర్ల సర్వీసులను క్రమబద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వ కళాశాల టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. జయప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

గత ఆరు, ఏడు సంవత్సరాల నుంచి డిగ్రీకళాశాలలలో అధ్యాపకులు అసిస్టెంట్ అధ్యాపకులు పనిచేస్తున్నారని. అయితే వారి సర్వీసులను క్రమబద్ధం చేయవలసి వున్నదని అన్నారు

అధ్యాపకులు, అసిస్టెంట్ అధ్యాపకుల సర్వీసులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ట్యూటర్లు, డిమాన్స్ట్రేటర్ల ఉద్యోగాలను ఉన్నత విద్యా శాఖ డైరెక్టర్ క్రమబద్ధం చేయవలసి వున్నదని అన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగాలలో వున్న ఖాళీలను ఎప్పటికప్పుడు తెలియపరచకపోవడం వల్ల ఆరు ఎత్తునుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయుల విరుత్సాహ, నిరాశకు గురియగుతున్నారని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి ఈ విషయంలో జోక్యం కలుగచేసుకొని, వ్రస్తుతం వున్న కాలేజీ ఉపాధ్యాయులను పరిమితంగా రిక్రూట్ చేసుకొనేందుకు అవకాశం కల్పించాలని శ్రీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

నిర్యాణం

శ్రీ ఆర్. వి. గిరిజాప్రసాద్, (బాజిబాబు)

ప్రొప్రయిటర్ :
శ్రీ లీలామహల్, విజయవాడ.

ది. 18-10-77 మంగళవారం ఉ॥ గం. 4-55 ని॥ లకు విజయవాడలోని వారి స్వగృహములో స్వర్గస్తులైనారని తెలియజేయుటకు మిక్కిలి విచారిస్తున్నాము.

పెద్దకర్మ ది. 28-10-77 శుక్రవారం విజయవాడ శ్రీ లీలామహల్ మరియు వారి స్వగృహములో జరుపబడును.

ప్రసాద్ బ్రదర్స్.

కాయతోలుచు పచ్చపురుగులు మీ ప్రత్తిపంటను నాశనం చేస్తున్నాయా ?



నువాన్ 100 ఇసి ని

పిచికారి చేసి పచ్చపురుగులను అతి శక్తివంతముగా అరికట్టండి

- నువాను ఈ క్రింది మూడు విధములుగా పనిచేసి.
- పచ్చపురుగులను వెంటనే చంపును స్పర్శచేతను, విష వాయువుల వలనను, మందు చల్లిన భాగములను తినుటవలనను.
- అంశేగాక తెల్లదోమను, పెంకు పురుగులను మరియు రసము పీల్చుపురుగులను కూడ నువాను అతిశక్తివంతముగా అరికట్టును.

పచ్చపురుగులతో పాటు ఆకుముచ్చు, కాయతుళ్ళు, తెగుళ్ళు కనిపించిన ఎడల నువాను మందు నీటిలో కుమాన్ యల్‌ను కూడ కలపండి.

సిబా-గాయగీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

RADEUS/CG-C-3/76

డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్సు క్రిషి కెమికల్ ఎజెన్సీస్,
33-12-41. దంగేటి నారాయణస్వామి వీధి.
ఊర్వశి థియేటర్ పద, రాజమండ్రి-533101.

మెస్సర్స్ శ్రీ రాజేశ్వరి ట్రేడర్సు,
రోడు నెం. 27-23, 238,
గోపాలరెడ్డిరోడ్, గవర్నరుపేట, విజయవాడ-2

బ్రాంచి : రెస్ట్ హౌస్ రోడ్,
భీమవరం.

మెస్సర్స్ రేఖా కార్పొరేషన్,
జర్నలిస్టుల భవనము,
విజాం కాలేజి ఎదురుగా, పతే మైదాన్,
హైదరాబాద్ - 500 001.

మెస్సర్స్ టి.జి. లక్ష్మయ్య అండ్ కో ఏజెన్సీ డివిజన్,
పి. బి. నెం. 28, ఆదోని.

మెస్సర్సు జయ కెమికల్స్,
24-11-63, పట్నం బజారు,
పి. బి. 156, గుంటూరు - 3.

రేఖా కార్పొరేషన్, శ్యామలాటాకీస్ సెంటరు
వాడ్రేవు వీధి, ఇన్నిసుపేట, రాజమండ్రి.

దిలీప్ సర్దేశాయ్ బెనిఫిట్ క్రికెట్ మ్యాచ్

ఇండియాపై అంతర్జాతీయ జట్టు 78 పరుగులతో గెలుపు

అహ్మదాబాద్, అక్టోబరు 23-ఇండియా జట్టుతో ఇక్కడ జరిగిన దిలీప్ సర్దేశాయ్ బెనిఫిట్ మ్యాచ్‌లో అంతర్జాతీయ క్రికెట్ జట్టు విన్న ఆరు రోజున 78 పరుగులతో విజయం సాధించింది.

స్కోర్లు అంతర్జాతీయ జట్టు-తొమ్మిది వికెట్లకు 415 పరుగులతో డిక్లేర్ భారత జట్టు-తొమ్మిది వికెట్లకు 289 పరుగులతో డిక్లేర్, 271 పరుగులు.

మొన్నటికి రెండు వికెట్ల నష్టానికి 129 పరుగులతో వున్న అంతర్జాతీయ జట్టు విన్న రెండవ ఇన్నింగ్స్‌ను మూడు వికెట్లకు 221 పరుగులతో డిక్లేర్ చేసింది విన్న ఉదయం పాకిస్తాన్‌కు చెందిన సాదిక్ మహ్మద్ సెంచరీ చేశారు ఆయన 124 నిమిషాలు ఆడి 15 పోర్లు కొట్టారు.

గెలుపుకు 260 నిమిషాలలో 350 పరుగులు చేయవలసి భారతజట్టు 271 పరుగులకు ఆలౌట్ అయింది

ఆట తొలిరెండు రోజులు భారతజట్టులో గవాస్కర్ లేకపోవడంతో నిరాశ చెందిన ప్రేక్షకులు విన్న ఉదయం ఆయన భారత జట్టులో చేర్చింగి, బాటింగ్ చేయడంతో సంతృప్తిచెందారు పొందారు

ఈస్ట్‌జోన్ డేవిస్ కప్ పోటీలలో జపాన్ అధిక్యత

మనిలా, అక్టోబర్ 23 — ఇక్కడ జరుగుతున్న ఈస్ట్ జోన్ డేవిస్ కప్ టెన్నిస్ పోటీలలో విన్న జపాన్ పిలిప్పీన్స్‌పై 2-1 స్కోర్లతో గెలుపొంది తన అధిక్యతను మరింత పటిష్టం చేసుకుంది.

జపాన్ క్రీడాకారులు షిగెయికి ఇషిడా, కెన్ హిరాయి లు ఆట ప్రారంభంలో నెమ్మదిగా వున్నప్పటికీ. తర్వాత విజృంభించి ఆడి గెలుపొందారు

ప్యాకర్ క్రికెట్ పోటీలు : శాంతరంగస్వామి వ్యాఖ్య

కొచ్చిన్, అక్టోబరు 23 — కెరీప్యాకర్ తలపెట్టిన ఆస్ట్రేలియన్ క్రికెట్ క్రీడాకారుల పోటీలు, అంతర్జాతీయ క్రికెట్ పదమ్పులో పాల్గొన్న దేశాలమధ్య జరిగే టెస్ట్ క్రికెట్ పోటీలు, నిర్వహణకు అడ్డు తగలనంత వరకు టెస్ట్ క్రికెటర్లు ప్యాకర్ పోటీలలో పాల్గొంటేనేమ్మ లేదన్న అభిప్రాయాన్ని భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ శాంతరంగస్వామి వ్యక్తం చేశారు.

ఈసర్సిన్ నావల్ కమాండ్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు

విశాఖపట్నం, అక్టోబరు 23— ఐఎన్.ఎస్ వీరబాహు జట్టు కంబైన్డ్ XI జట్టును ఓడించి ఈస్టర్న్ నావలి కమాండ్ హాకీ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. పోటీలు శాతవాహనగ్రౌండ్స్‌లో జరిగాయి.

గుంటూరు చదరంగం పోటీలలో విజయవాడ అభ్యర్థి పైచేయి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబర్ 23— ఇక్కడ గాంధీ వాడ్కులోని నెహ్రూ యువకేంద్రంలో జరుగుతున్న అఖిల ఆంధ్ర చదరంగపు పోటీలలో విన్నటివరకు జరిగిన ఆటలలో విజయవాడకు చెందిన వి జి.కె. మూర్తి ఎనిమిది పాయింట్లతో ప్రథమ స్థానంలో వున్నారు.

కె వి. సుబ్రహ్మణ్యం (విజయవాడ) 7.5 పాయింటు టి. శ్రీనివాసు(ఒరిస్సా) వి కళ్యాణశర్మ (విజయవాడ) ఏడు పాయింట్ల చొప్పున వరుస స్థానాలలో వున్నారు.

విన్న జరిగిన పోటీలలో ప్రస్తుతం ఆంధ్ర ఛాంపియన్ ఆర్.వి.ఎస్. మూర్తి గుడివాడకు చెందిన కె. అశోక్ అనే యువకుని చేతిలో ఓడిపోవడం ఒక విశేషం,

ఎనిమిదవ రౌండ్‌లో పి.హెచ్. సత్యనారాయణ పి. శ్రీనివాసుతో ఆడి మధ్యలో చేసిన కొన్ని పొరపాట్లవల్ల ఓడిపోయాడు

తొమ్మిదవ రౌండ్‌లోని ముఖ్య పలితాలు : కె. వి. సుబ్రహ్మణ్యం (విజయవాడ) పి శ్రీనివాస బాబు (ఒరిస్సా)తో ఆడిన ఆట "డ్రా" అయింది

శ్రీ వి వి. కె మూర్తి (విజయవాడ) పై ఒక ఆటలో 6 6 స్కోరుతో విశాఖపట్నానికి చెందిన ఎస్. రామారావుపై వి కళ్యాణశర్మ(విజయవాడ). కె ఎస్ ఆర్. మూర్తిరాజుపై (హైదరాబాద్) 7-6స్కోరుతో గెలుపొందారు కె వి. ఆర్. మూర్తి (కాకినాడ). ఆర్. ఎ వి. శేఖరరావు (గుంటూరు) ల మధ్య పోటీ డ్రా అయింది.

కె అశోక్ (గుడివాడ). ఆర్. వి. ఎస్ మూర్తి. (ఒమ్మం)పై 6 5-5 స్కోరుతో గెలుపొందారు. పి హెచ్ సత్యనారాయణ. ఎం. ప్రసాద్ పై 6 5-5 6 స్కోరుతో గెలుపొందారు

అంతర్‌జిల్లా ఫుట్‌బాల్ పోటీలు

ఇక్కడ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతున్న అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ సెమిఫైనల్స్ పోటీలు విశాఖపట్నం జట్టు కరీంనగర్ జట్టుపై 6-4 స్కోరుతో, గుంటూరు కర్నూలుపై 2-1 స్కోరుతో విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నాయి

భీమవరంలో చదరంగ పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, అక్టోబరు 23— గాంధీ జయంతిని పురస్కరించుకుని డి ఎన్.ఆర్. కళాశాలలో రాష్ట్ర స్థాయిలో జరుగు చదరంగం పోటీలను నిర్వహించారు. శివపురి చిక్కాల నుంచి డి. ఎన్. ఆర్. కళాశాల స్టేడియం వరకు (165కిలోమీటర్లు) సైకిల్ యాత్ర నిర్వహించారు. శ్రీ ప్రభాకర రావు 57 నిమిషాలు 26 సెకండ్ల వ్యవధిలో ఎదుగెత్తి ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకున్నారు

ద్వితీయ స్థానాన్ని కర్నూలు వాస్తవ్యుడు శ్రీ జి.కృష్ణంరాజు. తృతీయస్థానాన్ని కాకినాడ వాస్తవ్యుడు శ్రీ పెందారావు గెల్చుకున్నారు.

సాయంకాలం జరిగిన బహుమతిప్రదాన సభకు డి.యన్.ఆర్. కళాశాల కార్యదర్శి కరస్పాండెంటు శ్రీ జి యస్. రామచంద్రరాజు అధ్యక్షతవహించారు కళాశాల సంచాలకులు శ్రీ జి రంగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

డి ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. బంగార్రాజు ప్రసంగించారు.

ఆకాశవాణి

మంగళవారం, అక్టోబరు—25

విజయవాడ

ఉ॥ 8-30 ఎన్. ఎస్ రామకృష్ణశాస్త్రి: వయోలిన్, మం॥ 1-10 చిత్రతరంగిణి. 1-30 పనితావాణి, సా॥ 7-15 పట్టు ఎరి క్రమలో మల్బరీ ప్రాముఖ్యం— ఏ బి. ఎస్ ఆర్ మూర్తి. దాన్యవారి రకాల ఎన్నిక- ఎం ఎ రహమాన్.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7-15 శ్రీరంగం గోపాలరత్నం: గానం 7-45 చిత్రసీమ. 8-30 వాల్టర్ మినాక్షి రామవాధన్ గానం, సా॥ 9 45 రాగం, తానం, పల్లవి: ఎన్. ఏహెచ్ కృష్ణమాచార్యులు: వయోలిన్.

హైదరాబాద్ — బి

సా॥ 8-35 సుగమ సంగీత: సు పి ల్ కుమార్, ఇరానిగం సంధ్యాముఖర్జి యువాణి. ఉ॥ 7-10 ఎన్. వి. శకళ: గానం, 7-25 కె వ్వన్న ఆంగ్ల ప్రసంగం. 7-55 తెలుగు సాహిత్యంలో ప్రకృతికర్షణ- కె ఎల్ రావు ప్రసంగం సా॥ 6-30 అహింగ్-ఇట్టా సాహిత్య పత్రికా కార్యక్రమం, 6-15 హిందూస్థానీ సంగీతం ఎన్ బి. రాగిణి: సితార్ దల్జిత్ సింగ్: తబ్లా.

విశాఖపట్టణం

మం॥ 1-10 ఓలేటి వెంకటేశ్వర్లు గానం, సా॥ 5-55 నివిమాపాటలు, 7-15 మల్బరీ తొటల పెంపకం-పన్నుకాదు రైతుల అభివృద్ధి పంథ్. ఎస్ శంకరరావు 9-30 జాతీయ ప్రసంగం.

కడప

ఉ॥ 8-30 ఎం చిన్నబాలయ్య బృందం: నాదస్వరం. మం॥ 12-05 చిత్రసీమ, 1-00 మదురస్మృతి సా॥ 5-30 రాగరంజని.

తెల్ల వెంట్రుకలు

రంగు వేసుకొనుట ద్వారా కాదు. "మా కేశరంజని" ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను సహజమైన వల్లని జుత్తుగా మార్చును. మెదడు, కళ్ళకు కూడా చాలా లాంటిది. ధర రు. 12/- పంత్సప్త, శాశ్వతమైన పనితనికి ఒకేసారి 3 సీసాలు రు. 27/-

SHYAM AYURVED BHAVAN (S.7)
P.O KATRI SARAI (GAYA)

నిర్యాణము

మా తండ్రిగారు
శ్రీ చిట్టూరి ఇంద్రయ్యగారు
బి ఏ బి యల్.,
అడ్వకేటు— విజయవాడ

ది. 11- [illegible] రోజు జయవారం రాత్రి 10 గంటలకు మా కుటుంబమును దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైనారు

పెద్దకర్మ ది. 2. 10 1977వ తేదీని (గురువారం) తెనాలిలో మా స్వగృహమందు జరుపబడును.

ఇట్లు
సుపుత్రులు : చిట్టూరి సూర్యారావు.
మరియు బంధు మిత్రులు

శ్రీ చిట్టూరి ఇంద్రయ్యగారు బి ఏ బి యల్. అడ్వకేటు, మద్రాసు రాష్ట్ర మాజీ శాసనసభ్యులు, పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు మాజీ సభ్యులు. ఏలూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు

* బాంబేడైయింగ్
* గ్వాలియర్
* రేమాండ్స్
* బిగ్బామ్
* అంబికా
* సుభాష్ టి.సి.యిలు

బట్టలపై సరికొత్త డిజైనులో ఆకర్షణీయమైన రంగులలో డబుల్, టెరిలీన్, టెరికాట్, సూటింగ్, షర్టింగ్ లు

మాప్రత్యేక తెల్లటి పరుపులు లభించుచున్నవి వెంటనే వచ్చి కొనండి

ప్రిన్స్ షోరూమ్
77801
బీసెంట్ రోడ్ విజయవాడ-2

త్వరలో ప్రారంభం!

ప్రిన్సెస్
శారీ కాంప్లెక్స్
బీసెంట్ రోడ్, విజయవాడ-2

ఫోను: 4411 గ్రామ్సు: సేవింగ్

ANDHRA PRADESH SAVING & FINANCE RAJAHMUNDRY-533101

ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్స్

జె.పి. రోడ్, రాజమండ్రి-533101 [ఎ.పి.]

ది 15-10-77 తేదీ సాయంత్రం 6-00 గం॥లకు విజయవాడ మహతా ఎ. వి ఆడిటోరియంలో గౌరవనీయులైన శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి, ఆంధ్రప్రదేశ్ స్మాల్ సేవింగ్స్ శాఖామాత్యులుగారి సమక్షములో వర్యశ్రీ ఎస్. లక్ష్మీనారాయణ A. P. A S ప్రెసిడెంటు ఆఫీసరు. విజయవాడ మునిసిపాలిటి మరియు పి. భాస్కరరావు పి. ఇ., డివిజనల్ మేనేజరు A. P S R. T. C. విజయవాడవారి అధ్యక్షతన జరిగిన డ్రా వివరములు.

జయశ్రీ గ్రూపు మొదటి డ్రా :

మొదటి బహుమతి : రు 75/-లు	నెం: 23067
రెండవ బహుమతి : ఎయిర్ ఇండియా టికెట్లు	నెం: 13590 మరియు 11264
మూడవ బహుమతి : రు. 10/-లు బహుమతులు-300	31 మరియు 32 పై చివరి రెండునెంబర్లు

గౌరవ 19 వ డ్రా :

మొదటి బహుమతి : రు. 500/-లు	నెం 2038.
రెండవ బహుమతి : రు 100/-లు	నెం. 1688.
మూడవ బహుమతి : రు. 50/-లు బహుమతులు 2	నెం 1304 మరియు 3635
నాలుగవ బహుమతి : రు 20/-లు బహుమతులు-20	నెం. 6933, 4161, 5231, 0971, 1042, 0808, 0731, 4554, 2141, 0812, 3207, 1781 2310, 5064 5409 6881, 5132, 1687, 2673, 3937.
ఐదవ బహుమతి : రు. 10/-లు బహుమతులు-100	నెం 75 మరియు 72, చివరి రెండు నెంబర్లకు.

సంజయ్ గ్రూప్ 12 వ డ్రా :

ప్రెసిడెంటు బహుమతి : రు. 2 000/-లు	నెం. 10183.
మొదటి బహుమతి : రు. 950/-లు	నెం 04508.
రెండవ బహుమతి : రు. 100/-లు బహుమతులు - 2	నెం. 10884 మరియు నెం. 08167.
మూడవ బహుమతి : రు 50-లు బహుమతులు-4	నెం 09331. 03685. 09990. 10300.
నాలుగవ బహుమతి : రు 20/-లు బహుమతులు 200	నెం. 87 మరియు 23 చివరి రెండు నెంబర్లకు
ఐదవ బహుమతి : రు 10/-లు బహుమతులు-200	నెం. 67 మరియు 48 చివరి రెండు నెంబర్లకు.

కళ్యాణి గ్రూపు 7వ డ్రా :-

మొదటి బహుమతి : రు. 999/- లు.	నెం. 04568.
రెండవ బహుమతి : రు. 250/- లు లేక ఎవాన్ సైకిలు	నెం. 09282.
మూడవ బహుమతి : డీలక్స్ ప్రిడ్ కేసులు 2	నెం. 08852 మరియు 01194
నాలుగవ బహుమతి : ప్రిడ్ కేసులు-203	నెం 0246 10563, 10484, 10792, 05289 09683, 03710, 05049. 03892, 05336, 08989, 10773, 10254, 00989 03490, 09018, 03104, 10234, 06525, 06872.
ఐదవ బహుమతి : రు. 11/- లు బహుమతులు-200	నెం 74 మరియు 07 చివరి రెండు నెంబర్లకు.

సువేగా మోపెడ్ స్కీము నెం I. 16 వ డ్రా నెం 141.

పై గ్రూపుల తదుపరి డ్రాలు ది 13—11—77 తేదీ సా॥ 4-00 గం॥లకు రాజమండ్రిలో తీయబడును.

లాకర్-కమ్-బెనిఫిట్ స్కీము నెం. II. మూడవ డ్రా ది. 9—10—77 తేదీన అదోనిలో జరిగినది. నెం. 150.

లాకర్ - కమ్ - బెనిఫిట్ స్కీము నెం II. నాలుగవ డ్రా ది 9-11 1977 తేదీన కడపలో జరుగును.

గౌరవనీయులైన మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి గారిచే మా తదుపరి గ్రూపులు "శ్రీ లక్ష్మి" మరియు "క్యాప్ ఇన్వెస్ట్మెంటు" ప్రారంభింపబడినవని తెలియచ్చు టకు సంతోషించుచున్నాము. కావున పై గ్రూపులలో సభ్యులుగాచేరి బహుమతులు పొందుకోరుచున్నాము.

మా చందాదారులందరు నేరుగా తమ వాయిదా పొమ్మును "స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు" వారి పెన్షన్ చలానా ద్వారా కూడా పంపుటకు తగిన ఏర్పాట్లు చేసియున్నాము త్వరలో "స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా"లో కూడా చెల్లించుటకు తగిన చర్యలు చేయుచున్నాము.

ఇట్లు,
ఎ వి. రమణారావు
మేనేజింగ్ పార్టనర్.
A. P. S. F.

అక్టోబరు 28 విడుదల !

ఆంధ్ర : జగపతి

నైజాం: వీరా మూవీస్

పద్మిని పిక్చర్స్
వీరపాండ్య కట్టబ్రహ్మన
కలర్

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Rao